సాక్షి 24|7

కర్నూలు

ఆదివారం 27-8-2017

విఘ్నరాజాయ నమో నమః



విఘ్ననాయకుడైన వినాయకుడు ఊరూరా, వాడవాడ కొలువుదీరాడు. శోభాయమానంగా అలంకరించిన మండపాల్లో వివిధ ఆకృతుల్లో దర్శనమిస్తూ భక్తులకు కనువిందు చేస్తున్నాడు. వారు ప్రీతిపాత్రంగా సమర్పిస్తున్న ఉండ్రాళ్లు, ఇతర పిండివంటలను స్వీకరిస్తూ చల్లని చూపులను ప్రసరింపజేస్తున్నాడు. కర్నూలులోని మద్దూర్‌నగర్‌లో కొలువుదీరిన వినాయక విగ్రహమిది.

9లో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

పారదర్శకంగా కౌంటింగ్

- పొరపాట్లకు తావివ్వొద్దు
- అప్రమత్తతతో వ్యవహరించండి
- అధికారులు, సిబ్బందికి కలెక్టర్ సూచన

కర్నూలు (అగ్రికల్చర్):

నంద్యాల ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పొరపాట్లకూ తావివ్వరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కౌంటింగ్ అధికారులు, అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ఈ నెల 28న ఉదయం ఎనిమిది గంటలకు

మిగతా 2వ పేజీలో ▶

కుమ్మేసిన వాన

- అవుకు, చాగలమర్రిలో కుంభవృష్టి
- పొంగిన చెరువులు, కుంటలు, వాగులు, వంకలు
- పలు మండలాల్లో గణేశ్ నిమజ్జనానికి తొలగిన అడ్డంకులు

8లో..



కోవెలకుంట్ల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది

మదర్ థెరిస్సా జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- సీనియర్ సిటిజన్స్ ఫోరం అడ్వైజర్ సహదేవరెడ్డి
- బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్ థెరిస్సా 108వ జయంతి



వృద్ధులను సత్కరిస్తున్న బుట్టా ఫౌండేషన్ ప్రతినిధులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మదర్ థెరిస్సా జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవకు ముందుకు రావాలని సీనియర్ సిటిజన్స్ ఫోరం అడ్వైజర్ బి.సహదేవరెడ్డి పిలుపునిచ్చారు. బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మదర్ థెరిస్సా 108వ జయంతి ఘనంగా నిర్వహించారు. గణేశ్ నగర్‌కు చెందిన వృద్ధులు మద్దమ్మ, శాంతమ్మ, జయమ్మలను శాలువలతో సత్కరించి, వారికి నెలకు సరిపడా మందులకు నగదు అందజేశారు. ముఖ్య అతిథిగా సహదేవరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రస్తుతం సోషల్‌మీడియా క్యాంపెయిన్ ద్వారా రక్తదానం చేయడానికి యువత ముందుకు రావడం గొప్పవిషయమన్నారు.బుట్టా ఫౌండేషన్ మేనేజర్ బి.రాజేశ్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా ఆశయాలను దృష్టిలో పెట్టుకుని తమ సంస్థ సేవలను నిర్దేశించుకున్నామన్నారు.యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు **buttafoundation77@gmail. com** కు తమ బయోడేటా పంపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్, దేవేందర్, రామాంజనేయులు, వసీం, రాముడు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కౌంటింగ్

▶ మొదటి పేజీ తరువాయి

నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొదలవుతుందన్నారు. సిబ్బంది ఆదివారం రాత్రికే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేస్తామన్నారు. కౌంటింగ్‌లో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మొత్తం 15 టేబుళ్ల ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఒక టేబుల్ రిటర్నింగ్ అధికారికి ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు వినియోగిస్తున్నామన్నారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ ఆఫీసర్, కౌంటింగ్ అసిస్టెంట్, సూక్ష్మ పరిశీలకుడు ఉంటారని తెలిపారు. రిజర్వుతో సహా 20 మంది కౌంటింగ్ అధికారులు, 20 మంది కౌంటింగ్ అసిసెంట్లను ఓట్ల లెక్కింపునకు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందన్నారు. బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ అవసరం ఉండవని, కంట్రోల్ యూనిట్‌ను మాత్రమే కౌంటింగ్‌కు ఉపయోగిస్తామని వివరించారు. రిజల్ట్ బటన్ నొక్కితే సీరియల్ నంబర్ల వారీగా ఎవరికెన్ని ఓట్లు వచ్చాయనే వివరాలు డిస్‌ప్లే అవుతాయన్నారు. వాటిని రాసుకోవడం, లెక్కించడంలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతోందా, లేదా అనే విషయాలను సూక్ష్మ పరిశీలకులు గమనిస్తుంటారన్నారు. మొదట రిటరి్నంగ్ అధికారి టేబుల్‌పై పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారని, ఇది అరగంటలో పూర్తవుతుందని తెలిపారు. ఆ తర్వాత కంటోల్ యూనిట్లలో నమోదయిన ఓట్లను లెక్కిస్తారని వివరించారు. కౌంటింగ్ సిబ్బందిని సిస్టమ్ ద్వారా టేబుళ్లకు ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, జెడ్పీ సీఈఓ ఈశ్వర్, కర్నూలు, ఆదోని ఆర్డీఓలు హుసేన్‌సాహెబ్, ఓబులేసు, సీపీఓ ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్న రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్



పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి : భన్వర్‌లాల్

నూనెపల్లె: నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జట్టి, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ హాజరయ్యారు. భన్వర్‌లాల్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున పోలీసులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అనుమతి పత్రాలు ఉన్న వారినే లోపలికి పంపాలన్నారు. కౌంటింగ్ హాల్ వద్ద భద్రత పెంచాలని ఎస్పీని ఆదేశించారు. కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

నూనెపల్లె: ఉప ఎన్నిక కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జట్టి, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ శనివారం నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రెండింతల భద్రత కల్పిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజలు కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ఉండేలా చూస్తామన్నారు. కేంద్రం వద్ద ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే అరెస్టు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామ్ సుందర్ రెడ్డి, ఏఆర్ఓ జయరాంరెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు 'మల్లన్న భోజనం'

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్ట్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు 'మల్లన్న భోజనం' అందిస్తున్నారు. శ్రీశైల దేవస్థానం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నుంచి ప్రారంభించారు. ఈ కళాశాలలో శ్రీశైలం, లింగాలగట్టు తెలంగాణ ప్రాంతంలోని ఈగల పెంట, దోమలపెంట తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 420 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రిన్సిపాల్ పీవీ హరిబాబు, కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు దేవస్థానం ఈఓ నారాయణ భరత్‌గుప్త స్పందించారు. ఈ మేరకు ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఆరు రకాల వంటకాలతో కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు వితరణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. దేవస్థానం నుంచి కళాశాలకు భోజన తరలింపు, ఇతత నిర్వహణ ఖర్చులకు అఖిలభారత్ సంక్షేమ సమైఖ్య ప్రధాన కార్యదర్శి తాతిరెడ్డి, పోస్టల్ బ్రాంచ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ తమ వంతుగా విరాళాలను ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని వృథా చేయకుండా దేవస్థానం అందించే భోజన సదుపాయాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఆది దంపతులైన భ్రమరాంబామల్లికార్జులైన ప్రసాదం విద్యార్థులకు దక్కడం అదృష్టమన్నారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో అత్యధిక సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అడ్వకేట్ రాజశేఖర్ రిటైర్డ్ ఎమ్ఈఓ ఎల్లారెడ్డి , రిటైర్డ్ ఇంజనీర్ సోమశేఖర రెడ్డి, మహిళాసమాఖ్య నాయకురాలు దమయంతి, కళాశాల కమిటీ సభ్యులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ సద్వినియోగం చేసుకోండి

కర్నూలు (రాజ్‌విహార్): ఏపీఎస్‌ఆర్టీసీ నిర్వహిస్తున్న పార్శిల్, కొరియర్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. ఇప్పటి వరకు ఏఎన్ఎల్ ప్రైవేటు సంస్థతో ఉన్న అగ్రిమెంట్ ముగియడంతో నేటి (ఆదివారం)నుంచి తామే ఆ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గ, ముఖ్య మండల కేంద్రాల్లో సిబ్బందిని నియమించామని తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతానికైనా బుకింగ్ చేసినప్పటి నుంచి ఆరు గంటల్లో, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు 24గంటల్లో డెలివరీ ఇస్తామని వెల్లడించారు.

వినియోగదారుల సమస్యలపై దృష్టి పెట్టండి

–ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పుల్లారెడ్డి

కర్నూలు (రాజ్‌విహార్): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఏపీ ఎస్పీడీసీఎల్ టెక్నికల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక విద్యుత్ భవన్‌లోని అతిథి గృహంలోఅధికారులతో సమీక్షించారు. అధికారులు స్థానికంగా ఉంటేనే సమస్యలు తెలుస్తాయన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. నెలవారీ బిల్లులను వంద శాతం వసూలు చేయాలన్నారు. స్పాట్ బిల్లింగ్ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో తరచూ వచ్చే బ్రేక్ డౌన్స్, ఫీడర్ ట్రిప్పింగ్స్ వంటివి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. విద్యుత్ చౌర్యం సంస్థకు తలనొప్పిగా మారిందని, దీనిపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో కర్నూలు జోన్ చీఫ్ ఇంజినీర్ ఎంపీ పీరయ్య, ఎస్ఈ భార్గవ రాముడు, డీఈలు మహమ్మద్ సాధిక్, వినాయక ప్రసాద్, ఉమాపతి, నాగప్ప, శ్రీనివాసులు, తిరుపతి రావు, చెంచన్న, ఓబుల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో ఉన్నంత వరకు జగన్ వెంటే

- గడప గడపకు నవరత్నాలు చేరాలి
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



మాట్లాడుతున్న కాటసాని రామిరెడ్డి, చిత్రంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య, కార్యదర్శి గుండం వెంకట సూర్యప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రా హర్షవర్దన్‌రెడ్డి, (ఇన్‌సెట్లో) హాజరైన నాయకులు, కార్యకర్తలు



కోవెలకుంట్ల: పార్టీ మారుతున్నారని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, రాజకీయాల్లో ఉన్నంత కాలం వైఎస్ జగన్ వెంటేనని వైఎస్సార్‌సీపీ బనగానపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. స్థానిక కృష్ణతేజ ఫంక్షన్ హాలులో శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల బూత్ కమిటీలతో నవరత్నాల సభ నిర్వహించారు. సభకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు నాయుడుకు 2019లో గుణపాఠం తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన తొమ్మిది పథకాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత బూత్‌కమిటీలదేన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసాతో ప్రతి రైతు కుటుంబానికి న్యాయం జరుగుతుందని, ఏడాదికి రూ.12500 చొప్పున నాలుగేళ్లపాటు రూ.50వేలు రైతుల చేతికందుతుందన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలు, పొదుపు సంఘాలకు రూ.15వేల కోట్లతో ప్రతి మహిళ లక్షాధికారి అయ్యే విధంగా వైఎస్ఆర్ ఆసరా పథకంతో లబ్ధిచేకూరుతుందన్నారు. రూ. వెయ్యి పింఛన్‌ను రూ.2వేలకు పెంచడంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఎంతో ఆసరాగా ఉంటుందని, పేద కుటుంబాల్లోని పిల్లల చదువుకు ఏడాదికి రూ.10వేల నుంచి రూ.20వేలు నేరుగా తల్లులకే ఇచ్చే విధంగా అమ్మ ఒడి పథకంతో పిల్లల భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని, ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞ ప్రాజెక్టుల పూర్తి, మూడు దశల్లో మద్యపాన నిషేధం కార్యక్రమాలతో రాష్ట్రంలో తిరిగి రాజన్నరాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

మహా సంగ్రామంలో వైఎస్ఆర్‌సీపీదే విజయం

2019 కురుక్షేత్ర మహా సంగ్రామంలో వైఎస్సార్‌సీపీదే విజయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవై రామయ్య చెప్పారు. 2014 ఎన్నికల్లో 600 అబద్ధాలు చెప్పి చంద్రబాబు గద్దెనెక్కారన్నారు. వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలతో ప్రజలకు అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి గుండం వెంకట సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తే 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీకి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, రైతు విభాగజిల్లా అధ్యక్షుడు శివరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి గుండం శేషిరెడ్డి, కోవెలకుంట్ల, సంజామల జెడ్పీటీసీలు గాండ్ల పుల్లయ్య, చిన్నబాబు, ఎంపీపీ గౌరుగారి ఓబుళరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, కోవెలకుంట్ల, బనగానపల్లె, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాల పార్టీ ఇన్‌చార్జ్‌లు శింగిరెడ్డి రామేశ్వరరెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, నంద్యాల డివిజన్ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు పులిప్రకాష్‌రెడ్డి, కలుగొట్ల బూస భాస్కర్‌రెడ్డి, బిజనవేముల ఎంపీటీసీ భీంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, పోచావెంకటరామిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, అబ్దుల్‌ఖైర్ పాల్గొన్నారు.

2న బక్రీద్



ఈద్గా నమాజు వేళలు..

ఈద్గా	పండగ నమాజ్ వేళలు
కొత్త ఈద్గా	ఉదయం 9.00
పాత ఈద్గా	ఉదయం 8.00
గడ్డా ఈద్గా	ఉదయం 7.00
జోహరాపురం ఈద్గా	ఉదయం 6.45

కర్నూలు (ఓల్డ్‌సిటీ): సెప్టెంబర్ 2న బక్రీదు పండుగ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఖాజీ సలీంబాషా ఖాద్రి మసీదుల్లో ప్రకటించారు. ఈద్గాకు వెళ్లేటప్పుడు అల్లాహుఅక్బర్ అల్లాహ్‌అక్బర్ లాఇలాహ ఇల్లాల్లాహు వల్లాహుఅక్బర్ అల్లాహుఅక్బర్ వలిల్లాహిల్‌హంద్ అని పఠిస్తూ వెళ్లాలని, వెళ్లేటప్పుడు ఒక దారి, వచ్చేటప్పుడు మరోదారిలో రావాలని సూచించారు. జిల్‌హాజ్ మాసం 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదుపూటలా నమాజుల్లో ఇదే తరహాలో పఠించాలన్నారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– ఎస్పీ గోపీనాథ్‌జట్టి



కర్నూలు కొత్తపేటలోని గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ గోపీనాథ్ జట్టి

కర్నూలు: గణేష్ నిమజ్జనం, బక్రీద్ పండుగలు ఒకే రోజు వస్తున్నందున ఒకరికొకరు సహకరించుకుని ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గోపీనాథ్‌జట్టి సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యేంతవరకు శాంతిభద్రతలకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. నందికొట్కూరు, వెలుగోడు, ఆత్మకూరులలో ఈనెల 27న, బనగానపల్లెలో 28, ఆదోని, నంద్యాలలో 29, సెప్టెంబర్ 2న కర్నూలులో నిమజ్జనం ఉంటుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మద్యం తాగినవారు ఘాట్లకు దూరంగా ఉండేలా ఉత్సవ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల, ఆదోని ప్రాంతాల్లో జరిగే నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అడిషనల్ ఎస్పీలు షేక్‌షావలి, ఐ.వెంకటేష్, డీఎస్పీలు బాబుప్రసాద్, రమణమూర్తి, సీఐలు ములకన్న, కృష్ణయ్య, డేగల ప్రభాకర్, నాగరాజరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

నంద్యాల ఉప ఎన్నికకు సహకరించిన ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులకు ఎస్పీ గోపీనాథ్ జట్టి శనివారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 28వ తేదీన నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనున్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద అడిషనల్ ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 17 మంది సీఐలు, 38 మంది ఎస్ఐలు, 74 మంది ఏఎస్‌లు, హెడ్‌కానిస్టేబుళ్లు, 260 మంది కానిస్టేబుళ్లు, 20 మంది మహిళా కానిస్టేబుళ్లు, 44 సెక్షన్ల ఏఆర్ సిబ్బంది, 10 స్పెషల్ పార్టీలు, ఒక కంపెనీ సీఆర్‌పీఎఫ్ దళం, 5 ప్లటూన్ల ఏపీఎస్పీ బలగాలను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.

గణనాథుని పూజలో ఎస్పీ

నగరంలోని కొత్తపేట సమీపంలోని పోలీస్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం ఎస్పీ గోపీనాథ్ జట్టి పూజలు నిర్వహించారు. సాయంత్రం రాంబొట్ల ఆలయం, మాలగేరి, పాతబస్టాండ్ గణేష్ విగ్రహాల వద్ద పూజలు నిర్వహించి, నిర్వాహకులకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో కలసి వినాయక ఘాట్ వద్ద నిమజ్జన ఘాట్లను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఐ.వెంకటేష్, డీఎస్పీ రమణమూర్తి, సీఐలు కృష్ణయ్య, డేగల ప్రభాకర్, నాగరాజరావు, శ్రీనివాసరావు, ఆర్ఐలు రంగముని, రామకృష్ణ పాల్గొన్నారు.

రేపు ఉల్లి తీసుకురావద్దు

కర్నూలు(వైఎస్ఆర్ సర్కిల్): ఈ నెల 28న ఉల్లి దిగుబడిని మార్కెట్‌కు తీసుకురావద్దని కర్నూలు మార్కెట్ యార్డు కార్యదర్శి శివరామకృష్ణ శాస్త్రి శనివారం రైతులకు విజ్ఞప్తి చేశారు. కొన్నిరోజులుగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఉల్లిని విక్రయించేందుకు సోమవారం వరకు సమయం పడుతుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. మంగళవారం నుంచి గ్రేడింగ్ చేసిన ఉల్లిని మార్కెట్ యార్డుకు తీసుకువస్తే ఆశించిన మేరకు ధర లభిస్తుందని ఆయన రైతులకు సూచించారు.

29 నుంచి విదేశీ కోచ్‌లతో శిక్షణ

- రగ్బీలో 5 రోజుల పాటు 10 వేల మందికి శిక్షణ




పోస్టర్ విడుదల చేస్తున్న అసోసియేషన్ నాయకులు

కర్నూలు (టౌన్): అమెరికా, యూరప్ దేశాల్లో ప్రాచుర్యం పొందిన రగ్బీ క్రీడకు ఇప్పుడిప్పుడే మనదేశంలో ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో ఈ క్రీడకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకోసం ఈనెల 29 నుంచి వచ్చేనెల 2 వరకు ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 వేల మంది బాలబాలికలకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇంగ్లాండు, స్కాట్‌ల్యాండ్, ఆస్ట్రేలియా, వేల్స్ దేశాల నుంచి నలుగురు కోచ్ అంబాసిడర్లు కర్నూలుకు వస్తున్నారు. వారికి తోడుగా నలుగురు ఇండియన్ కోచ్‌లు, 20 మంది వలంటీర్లు శిక్షణలో పాల్గొంటారు. ఇందు కోసం కర్నూలులోని రిడ్జ్, సీఆర్ఆర్, మాంటిస్సోరి ఇండస్ స్కూళ్లు, నంద్యాలకు చెందిన ఎస్‌డీఆర్ స్కూళ్ల మైదానాలను ఎంపిక చేసినట్లు రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.రామాంజనేయులు శనివారం తెలిపారు. చివరి రోజు స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలో శిక్షణ ఉంటుంది. గెట్–ఇన్–టు రగ్బీ నినాదంతో ఐదురోజులపాటు ఇచ్చే శిక్షణలో బాలబాలికలకు రగ్బీ క్రీడలో నిబంధనలు, మెలకువలు నేర్పిస్తారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ సంస్కృతి | మంగళ రైల్వే | బుధ ప్రజావసరాలు | గురు మనకోసం | శుక్ర లైఫ్ స్టైల్ | శని షాపింగ్ | ఆది రవాణా

కర్నూలు రైల్వే సమాచారం

కర్నూలు మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల వివరాలు...

డోన్ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17603	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–యశ్వంతపూర్)	00.50	00.52
19301	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(ఇండోర్–యశ్వంతపూర్) మంగళవారం	02.23	02.25
15023	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(గోరఖ్‌పూర్–యశ్వంత్‌పూర్) గురువారం	02.23	02.25
12976	మైసూర్ ఎక్స్‌ప్రెస్(జైపూర్–మైసూర్)బుధ, శుక్ర వారాలు	03.41	03.43
12252	వైనగంగ ఎక్స్‌ప్రెస్(కోర్బా–యశ్వంత్‌పూర్) సోమ, శుక్ర వారాలు	05.45	05.47
12194	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(జబల్‌పూర్–యశ్వంత్‌పూర్) ఆదివారం	05:45	05:47
16004	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (నాగర్‌సోల్–చెన్నై సెంట్రల్) మంగళవారం	05:45	05:47
22684	లక్నో ఎక్స్‌ప్రెస్ (లక్నో–యశ్వంతపూర్) శనివారం	07:03	07:05
57467	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	08.10
57623	ప్యాసింజర్ (కాచిగూడ–గుంటూరు)	09:55	10:00
17615	మధురై ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మధురై) శనివారం	10:14	10:16
17606	మంగళూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మంగళూర్) మంగళ, శుక్రవారాలు	10:14	10:16
22120	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (కాచిగూడ– తిరుపతి) బుధ, శనివారాలు	11–00	11–02
12650	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్ (నిజాముద్దీన్–యశ్వంతపూర్) ఆది, సోమ, మంగళ, బుధ, శుక్ర	11:05	11:07
17023	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్–కర్నూలు)	12.30	–
12708	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–తిరుపతి)సోమ, గురు, శనివారాలు	13.34	13.36
57425	ప్యాసింజర్ (కాచిగూడ–గుంతకల్)	15.33	15.35
12648	కొంగు ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–కోయంబత్తూర్) గురువారం	16.08	16.10
77696	ప్యాసింజరు (కర్నూలు సిటీ–నంద్యాల) ఆది, సోమ, గురు, శుక్ర, శనివారాలు	–	17.30
16570	యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–యశ్వంతపూర్) మంగళ, గురు, శనివారాలు	18:30	18:32
57469	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	18.50
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–నాగర్‌కోయిల్) బుధవారం	19:33	19:35
17652	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–చెన్నై)	20.08	20.10
57305	ప్యాసింజర్(కాచిగూడ–గుంటూరు)	20.28	20.30
17223	హంద్రీ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాదు–కర్నూలు సిటీ)	21.35	–
16734	రామేశ్వరం ఎక్స్‌ప్రెస్(ఓఖా–రామేశ్వరం) బుధవారం	21.50	21.52
12766	తిరుపతి ఎక్స్‌ప్రెస్(అమరావతి–తిరుపతి) సోమ, గురువారాలు	21.50	21.52
12770	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(సికింద్రాబాద్–తిరుపతి) మంగళ, శుక్రవారాలు	21.50	21.52
12785	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–బెంగుళూరు సిటీ)	22.38	22.40
57435	ప్యాసింజర్(కాచిగూడ–కర్నూలు)	23.45	–
12797	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–చిత్తూరు)	23.46	23.48

హైదరాబాదు వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17604	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కాచిగూడ)	00.37	00.39
12786	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు సిటీ–కాచిగూడ)	01.38	01.40
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్(చిత్తూరు– కాచిగూడ)	02.06	02.08
17651	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(చెనై ఎగ్మోర్–కాచిగూడ)	03.33	03.35
57306	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	03.55	03.57
12649	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్(యశ్వంతపూర్–నిజాముద్దీన్) ఆది, సోమ, మంగళ, గురు, శని	04:25	04:27
17224	హంద్రీ ఎక్స్‌ప్రెస్(కర్నూలు సిటీ–సికింద్రాబాదు)	–	05.30
15024	గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–గోరఖ్‌పూర్) శుక్రవారం	06.33	06.35
12647	కొంగు ఎక్స్‌ప్రెస్(కోయంబత్తూర్–నిజామొద్దీన్) సోమవారం	06.33	06.35
12251	వైనగంగ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కోర్బా)బుధ, శని వారాలు	06.33	06.35
22683	లక్నో ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–లక్నో) మంగళవారం	06:33	06:35
57436	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–కాచిగూడ)	–	07.05
57570	ప్యాసింజరు (గుంతకల్లు – కర్నూలు సిటీ)	07.30	–
57426	ప్యాసింజర్(గుంతకల్–కాచిగూడ)	08.38	08.40
17616	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(మధురై–కాచిగూడ) సోమవారం	09.23	09.25
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(నాగర్‌కోయిల్–కాచిగూడ) బుధవారం	09:23	09:25
77695	ప్యాసింజరు (నంద్యాల–కర్నూలు సిటీ) ఆది, సోమ, మంగళ, శుక్ర, శనివారాలు	10.20	–
22119	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (తిరుపతి– కాచిగూడ) గురు, ఆదివారాలు	13:02	13:04
12707	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి–నిజామొద్దీన్)సోమ,బుధ,శుక్ర వారాలు	13.02	13.04
17024	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (కర్నూలు సిటీ– సికింద్రాబాద్)	–	15.00
57624	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	15.30	15.35
57468	ప్యాసింజర్(డోన్–కర్నూలు సిటీ)	18.30	–
16003	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (చెన్నై సెంట్రల్–నాగర్‌సోల్ (షిరిడీ) ఆదివారం	19:09	19:10
16733	ఓఖా ఎక్స్‌ప్రెస్(రామేశ్వరం–ఓఖా) శనివారం	19.09	19.10
19302	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–ఇండోర్)మంగళవారం	21.52	21.54
12975	జైపూర్ ఎక్స్‌ప్రెస్(మైసూర్–జైపూర్)గురు, శనివారము	21.52	21.54
17605	మంగళూరు ఎక్స్‌ప్రెస్(మంగళూరు–కాచిగూడ) గురు, ఆదివారం	22.30	22.32
16567	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(యశ్వంగపూర్–కాచిగూడ) సోమ, బుధ, శుక్రవారాలు	22:30	22:32
12765	అమరావతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి– అమరావతి)మంగళ, శనివారాలు	23.50	23.52
12769	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(తిరుపతి–సికింద్రాబాద్) శుక్ర, సోమవారాలు	23.50	23.52
12193	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–జబల్‌పూర్) ఆదివారం	23:50	23:52

రైళ్ల రిజర్వేషన్ సమాచారం వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 139/1345.రైల్వే లకు సంబంధించిన పూర్తి సమాచారానికి www.indianrailways.com, www.southcentralrailway.com వెబ్‌సైట్లను చూడండి. **రైల్వే ఎంక్వైరీ – 08518–220110.** **ఇ–టిక్కెట్ పొందడం ఇలా..** రైల్వే వెబ్‌సైట్ http://www.irctc.co.in ను ఓపెన్‌చేయండి. ● పేరు, పాస్‌వర్డ్, ఎంటర్‌చేసి లాగిన్ అవ్వండి. ● అప్లికేషన్‌లో మరోసారి పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి పూర్తి అడ్రస్‌తో సబ్‌మిట్ అన్న చోట క్లిక్ చేయండి. ● 'ప్లాన్ మై ట్రావెల్ అండ్ టిక్కెట్స్' కాలమ్‌ను పూర్తి చే యండి. ఈ కాలమ్ లో రూట్స్, ట్రైన్, బెర్తు, టిక్కెట్ ధర తెలుసుకొని పూర్తి చేయాలి. ● టిక్కెట్‌కు డబ్బులు చెల్లించడానికి మేకింగ్ పేమెంట్ వద్ద క్లిక్ చేయాలి. ● మీ డెబిట్ కార్డు ఉన్న బ్యాంక్ కాలమ్‌ను క్లిక్ చేసి టిక్కెట్ బుక్ చేసుకోండి. ●ఇ–టిక్కెట్ బుక్ చేసే వారు రూ.20 యూజర్ ఛార్జీ చెల్లించాలి. ● ఇ–టిక్కెట్ బుకింగ్‌కు ఫోటో ఐడెంటిటీ కార్డు వివరాలు తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

బంగారం ధరలు

ఫోన్: 08518–244962, 240962

కర్నూలు(అగ్రికల్చర్) : బంగారం, వెండి ధరలు శనివారం ఈ విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.29,900 ఉంది. 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం 10 గ్రాముల ధర రూ.27,730గా ఉంది. వెండి 10 గ్రాముల ధర రూ.410గా, కిలో ధర రూ.40,075గా ఉన్నట్లు జ్యువెలరీ వ్యాపార వర్గాలు తెలిపాయి.



వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 3460	రూ. 3925
ఆముదం	రూ. 4182	రూ. 4182
ఉల్లి	రూ. 790	రూ. 1900

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పత్తి	రూ.3369	రూ.5633
వేరుశనగ	రూ.2616	రూ.4969
ఆముదాలు	రూ.4167	రూ.4222

ఆదోని మార్కెట్ యార్డు
కాల్ సెంటర్:
18004252699
ఫోన్: 08512–252620



తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గరిష్టం కనిష్టం

32.4°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్–మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

మన కర్నూలు



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099

సారూ.. ఇవిగో సమస్యలు

- ప్రమాదకరంగా మారిన పైప్‌లైన్ గుంత
- రోడ్డుకు ఆనుకొని విద్యుత్ స్తంభం


రెండునెలల నుంచి పూడ్చని పైపులైన్ గుంత


రాకపోకలకు ఇబ్బందిగా మారిన విద్యుత్ స్తంభాలు

కిసాన్ నగర్ (కల్లూరు) :

కల్లూరు అర్బన్ 20వ వార్డు కిసాన్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. మొదటే ఇక్కడ రహదారులు చిన్నవిగా ఉన్నాయి. వాటి మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. దాని పక్కనే మలుపులో తాగునీటి పైపులైన్ మరమ్మతులకు కార్పొరేషన్ సిబ్బంది గొయ్యి వదిలేశారు రెండు నెలలు దాటినా మరమ్మతులు చేయక పోగా ఆ గుంతను పూడ్చనూలేదు. దీంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు ఆదమరిస్తే ఏం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శివారుల కాలనీల సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గుంత పూడ్చ లేదు



రెండు నెలల కిందట తాగునీటి పైపులైన్ లీకేజీ అయ్యింది. పైపులైన్ మరమ్మతుల కోసం గుంత తవ్వి పనులు చేయకుండా వదిలేశారు. ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చాలి.
– లింగస్వామి, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్

విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి



రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని అధికారులకు ఎన్నోసార్లు విన్నవించాం. అయినా ఫలితం లేదు. మలుపులో స్తంభం ఉండటం వల్ల వాహనదారు లు ప్రమాదాలకు గురవుతున్నారు. *– వెంకటరాముడు, కిసాన్ నగర్*



స్థానిక 29 వ వార్డులోని కృష్ణానగర్ పాత తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని డస్ట్‌బిన్ . చెత్త నిండిపోయింది. శనివారం ఉదయం మున్సిపల్ సిబ్బంది తొలగించాల్సి ఉంది. వారు పట్టించుకోకపోవడంతో చుట్టూ పందులు చేరి పరిసరాలను మరింత అపరిశుభ్రం చేస్తున్నాయి. కృష్ణానగర్‌లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. మున్సిపల్ ఆధికారులు స్పందించి ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– కృష్ణానగర్(కర్నూలు టౌన్)

ఆదర్శమూర్తి..మదర్‌థెరిస్సా

కర్నూలు సిటీ: సమాజసేవలో ఆదర్శమూర్తి మదర్‌థెరిస్సా అని భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక డాక్టర్స్‌కాలనీలోని భాష్యంలో స్కూల్‌లో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు గా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాతా అన్నపూర్ణేశ్వరి, శ్రీషిర్డీ సాయి వృద్ధాశ్రమంలో పండ్లు, బిస్కెట్లు, దుస్తులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, లిటిల్ చాంప్స్ ఇన్‌చార్జ్ మాధవీలత, వరలక్ష్మి పాల్గొన్నారు.


వృద్ధులకు పండ్లు పంచుతున్న భాష్యం విద్యార్థులు


అనాథలకు పండ్లు, స్వీట్లు అందజేస్తున్న దృశ్యం

- రైల్వేస్టేషన్ సమీపంలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఫోకస్ కంజ్యూమర్ యూనైటెడ్ సర్వీస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.మోహన్‌రావు, గ్లోబల్ ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపిరాజు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా ..స్ఫూర్తిదాయకం

కల్లూరు : మదర్ థెరిస్సా జీవితం స్ఫూర్తిదాయకమని కల్లూరు వీడియో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. కె. బాషా అన్నారు. నగరంలోని నిరాశ్రయ ఆశ్రమంలో మదర్ థెరిస్సా జయ ంతి వేడుకలను నిర్వహించారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

కర్నూలు(అర్బన్): మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు ఫోర్టు ఆధ్వర్యంలో చిత్తారివీధి రాంబొట్ల దేవాలయం సమీపంలో వృద్ధులకు చీరలను పంపిణీ చేశా రు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కడప నాగ భూషణం క్లబ్ కార్యదర్శి వాసి సుబ్బరాయుడు, ఎంజేఎఫ్ లయన్ పాండురంగారెడ్డి, డా.నాగరాజు, మహిళా మండలి అధ్యక్షురాలు భారతీ, యువజన సంఘం అధ్యక్షుడు ఊట్ల రమేష్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాలు, మైనారిటీలపై దాడులు నిరోధించాలి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): అణగారిన వర్గాలు, మైనారిటీలపై మతంపేరిట జరుగుతున్న దాడులను నిరోధించాలని సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్లా ఖాన్ డిమాండ్ చేశారు. సామూహిక దాడులకు వ్యతిరేకంగా నగరంలోని పలు చోట్ల మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న సామూహిక హత్యలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కూడా ఎస్‌డీపీఐ శనివారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎస్‌బ్ల్యూసీ సభ్యుడు ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ గోరక్షణ హత్యలతో దేశం రక్తమోడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీపీఐ నాయకులు జహంగీర్ అహ్మద్, చాంద్‌బాష, సమద్, ఇంతియాజ్, వకీల్‌అహ్మద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యులను శిక్షించాలి

కర్నూలు సిటీ: కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి ప్రీతిబాయి మృతికి కారణమైన ఆ స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్లు హర్షవర్ధన్‌రెడ్డి, దివాకర్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు. శనివారం కార్మిక, కర్షక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో నాయకులు అక్బర్, శంకర్, రవి, ఉపాధ్యక్షులు శివ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన హక్కుల కోసం పోరాటం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : సమాజంలో వివక్షకు గురవుతున్నా దళిత, గిరిజనుల హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని రిటైర్డ్ డీఎస్పీ జయచంద్రుడు పిలుపునిచ్చారు. శనివారం కార్మిక, కర్షక భవన్‌లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య శిక్షణ తరగతులు నిర్వహించారు. భారత రాజ్యాంగం–చట్టాలు అనే అంశాన్ని ఎత్‌షా జయరావ్, సమాచార హక్కు చట్టం అనే అంశాన్ని ఎన్‌కే జయన్న, అంబేడ్కర్ జీవితం–మన కర్తవ్యం అనే అంశాన్ని రిటైర్డ్ డీఎస్పీ జయచంద్రుడు బోధించారు. ఈ సందర్భంగా జయచంద్రుడు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 67 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా అంబేడ్కర్ కలలుగన్న నవ సమాజ నిర్మాణం సాధ్యం కాలేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ డీఎస్పీ జయచంద్రుడు

ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు, గిరిజనుల హక్కుల కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు, నాయకులు రాజశేఖర్, నరసింహులు, రాజు పాల్గొన్నారు.

నేడు నవ్యాంధ్ర జీర్ణకోశవ్యాధుల వైద్యుల సంఘం ఏర్పాటు



మాట్లాడుతున్న డాక్టర్ శంకరశర్మ

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్ర విభజన అనంతరం ఇండియన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి ఏపీ చాప్టర్ నూతన సంఘాన్ని ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు ఆసంఘం ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ బి. శంకరశర్మ చెప్పారు. శనివారం స్థానిక బళ్లారి చౌరస్తాలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూరజ్ గ్రాండ్‌లో నిర్వహించే ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖరన్ ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా ఏసియన్ గ్యాస్ట్రో ఎంట్రాలజి చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి, గ్యాస్ట్రో ఎంట్రాల జిస్టులు డాక్టర్ నరేష్‌భట్, డాక్టర్ శివప్రసాద్ హాజరవుతారన్నారు. సంఘం ప్రారంభం అనం తరం నిర్వహించే సీఎంఈలో ఎండోస్కోపీ ద్వారా శస్త్రచికిత్స నిర్వహణలో వచ్చిన మార్పులు, కొత్త సాంకేతికతను డాక్టర్ నాగేశ్వరరెడ్డి, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి, కాలేయ జబ్బుల నివారణ, చికిత్సలలో వచ్చిన ఆధునిక పద్ధతులపై డాక్టర్ ఏవీ శివప్రసాద్, బహుళమందుల వల్ల వచ్చే దుష్ఫలితాలపై డాక్టర్ నరేష్‌భట్ వివరిస్తార న్నారు. సంఘం కార్యదర్శిగా డాక్టర్ వెంకటరంగా రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ మోహన్‌రెడ్డి, సభ్యులుగా వైద్యులు సాయికుమార్, రాజేంద్రప్రసాద్, రామచంద్రనాయుడు, రామమోహన్‌రెడ్డి, డాక్టర్ ప్రకాష్‌రెడ్డి పనిచేస్తారన్నారు.

బయోమెట్రిక్ అభాసుపాలు!

- పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు కాని వైనం
- బయోమెట్రిక్ పరిధిలోకి రాని గ్రామస్థాయి ఉద్యోగులు
- సబ్ ట్రెజరీల్లో ఇప్పటికీ ఏర్పాటు కాని మిషన్లు
- గ్రామ పంచాయతీల్లో అదే పరిస్థితి

కర్నూలు(అగ్రికల్చర్):

ఉద్యోగులు కార్యాలయాలకు ఎప్పుడు వస్తారు..ఎప్పుడు పోతారో తెలియదు. మరి కొందరికి విధులంటే లెక్కలేకుండా పోయింది. ఉద్యోగుల్లో పాతుకపోయిన అలసత్వాన్ని పార ద్రోలి..వారిలో జవాబుదారి తనాన్ని పెంచేం దుకు బయోమెట్రిక్ హాజరు దోహదపడుతుం ది. అయితే, ఈ విధానం అమలు ప్రభుత్వ కార్యాలయాల్లో విఫలమవుతోంది. ఇప్పటికీ చాలా కార్యాలయాల్లో బయోమెట్రిక్ మిషన్లు లేవు..కొన్నింటిలో ఉన్నా ఉద్దేశపూర్వకంగా ఉద్యోగులు అవి పనిచేయకుండా అవాంతరాలు సృష్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆగస్టు 1వ తేదీ నుంచి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టారు. జిల్లాలో 3073 మంది డ్రాయింగ్ అండ్ డిస్బర్స్ మెంట్ ఆఫీసర్లు (డీడీఓ) ఉన్నారు. ఆగస్టు నెల జీతాల బిల్లులతో పాటు విధిగా బయోమెట్రిక్ హాజరు రిపోర్టు కూడా డీడీఓలు ట్రెజరీలకు పంపాలి. ట్రెజరీల నుంచి 010 పద్దు కింద జీతాలు తీసుకునే ఉద్యోగులు దాదాపు 35వేల మంది ఉన్నారు. అయితే, వీరిలో దాదాపు 50 శాతం మంది బయోమెట్రిక్ వేసిన దాఖలాలు లేవు. జాబితా ఉంటేనే అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ఆగస్టు నెల జీతాలను సెప్టెంబరు1న చెల్లించే విధంగా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. బయోమెట్రిక్ హాజరు రిపోర్టు లేకుండా డీడీఓలు ఉద్యోగుల జీతాల బిల్లులను పంపితే వాటిని పక్కనపెట్టాలని ట్రెజరీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కాని ట్రెజరీల్లోనే బయోమెట్రిక్ అమలు కాకపోవడం గమనార్హం. జిల్లా ట్రెజరీలో బయోమెట్రిక్ అమలు చేస్తున్నా సబ్ ట్రెజరీల్లో అమలు కాక పోవడాన్ని పరిశీలిస్తే అమలు ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. డివైజ్‌లు ఇప్పటికి సరఫరా కాకపోవడం వల్లనే బయో మెట్రిక్‌లో పురోగతి లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



మిషన్‌లు పని చేయకుండా ...

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ ప్రవేశపెట్టకపోయినా, పలు ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఉద్దేశపూర్వకంగా బయోమెట్రిక్ పనికి రాకుండా చేస్తున్నట్లు సమాచారం. మండల కేంద్రమైన వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ 15 రోజులుగా పనిచేయకపోవడం గమనార్హం.

టూర్ వివరాలతో సరిపుచ్చుతున్న వ్యవసాయ అధికారులు..

మండలస్థాయిలోని వ్యవసాయాధికారి కార్యాలయాల్లో బయోమెట్రిక్ ఏర్పాటు చేయలేదు. క్షేత్ర స్థాయి పర్యటనలు ఎక్కువగా ఉండటం వల్ల ఆవిధానం అమలు సాధ్యం కాదని అధికారులు వాదిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రతి రోజు విధి నిర్వహణ వివరాలను క్షేత్ర స్థాయి పర్యటనలతో సహా సిస్టమ్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా జేడీఏ, ఇతర ఉన్నతాధికారులకు పంపుతున్నారు. కొందరు వ్యవసాయాధికారులు దీనిని కూడా సరిగ్గా పంపడం లేదనే విమర్శలు ఉన్నాయి.

గ్రామ స్థాయిలో పనిచేసే ఉద్యోగులకు బయోమెట్రిక్ ఏదీ?

గ్రామ స్థాయిలో ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ ఉద్యోగులు, వీఆర్‌ఓలు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. వీరందరూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పటు చేసే డివైజ్‌లో హాజరువేయాలి. మేజర్ పంచాయతీల్లో ఇది కొంతమేర అమలవుతున్నా గ్రామ పంచాయతీల్లో ఇప్పటి వరకు బయోమెట్రిక్ డివైజ్‌లు ఏర్పాటు కాలేదు. బయోమెట్రిక్ హాజరు అంటూ జిల్లా యంత్రాంగం హడావుడి చేస్తున్నా ఆచరణలో విఫలమవుతోంది

రాయలసీమ పరిరక్షణకు ఉద్యమాలు

– అఖిల భారత ప్రజాతంత్రవాదుల సంఘం



కరపత్రాలను విడుదల చేస్తున్న సంఘం నేతలు

కర్నూలు(అర్బన్): కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ పరిరక్షణకు ఉద్యమాలు చేపట్టాల్సిన ఆవసరం ఎంతైనా ఉందని భారత ప్రజాతంత్రవాదుల సంఘం రాయలసీమ రీజనల్ కమిటీ కన్వీనర్ ఎస్.ఖాజామొహిద్దీన్, కో-కన్వీనర్ సి.వై.రామన్న అన్నారు. స్థానిక బి.క్యాంప్ బీసీ భవన్‌లో సెప్టెంబర్ 11న నిర్వహించనున్న రాయల సీమ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధేశ్వరం అలుగు, బవనాసి ఆనకట్ట, పులికనుమ ప్రాజెక్టు, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధి జరిగే వరకు మూతపడిన, నడుస్తున్న ఫ్యాక్టరీలు, గనులు, ఇతర వ్యాపార సంస్థలకు ఎలాంటి వస్తు సేవల పన్నులు లేకుండా మినహాయింపు ఇవ్వాలన్నారు. పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని అభి వృద్ధి చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెం.69ని రద్దు చేసి శ్రీశైలం జలాశయ కనీస నీటి మట్టాన్ని 854 అడుగులుగా ఉంచాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని ఉద్యమించేందుకు నిర్వహించే రాయలసీమ సదస్సుకు విద్యార్థులు, మేధావులు, ప్రజా తంత్ర వాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు కోనేటి వెంకటేశ్వర్లు, సత్యన్న, బత్తుల లక్ష్మీకాంతయ్య, అరుణ్, రత్నం యేసేపు, పోతన, నాగభూషణం, సురేంద్ర, శేషఫణి, ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను అరెస్టు చేయాలి

- విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు కట్టమంచి స్కూల్ యాజమాన్యమే కారణం
- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో న్యాయ పోరాట కమిటీ నాయకుల ఆరోపణ



నిరసన తెలుపుతున్న న్యాయపోరాట కమిటీ సభ్యులు

కర్నూలు(న్యూసిటీ) కట్టమంచి రామలింగారెడ్డి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రీతిబాయి ఆత్మహత్యకు కారకులైన జనార్దన్‌రెడ్డిని ఆయన కుమారులను అరెస్టు చేయాలని న్యాయ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట న్యాయ పోరాట కమిటీ (బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి, ఏఐఎస్, ఏఐవైఎఫ్, బీసీ సంఘాలు, మహిళా సంఘాలు, లంబాడీ హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శేషఫణి, బాలసుందరం, కై లాస్ నాయక్, నాయకల్లు సోమసుందరం మాట్లాడుతూ... విద్యార్థిఆత్మహత్యకు కారణమైన జనార్దన్‌రెడ్డిని ఆయన కుమారులను అరెస్టు చేయకుండా తాలూకా సీఐ మహేశ్వరరెడ్డి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థిని మృతిపై డీఈఓ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయ పోరాట కమిటీ నాయకులు వేల్పుల జ్యోతి, పట్నం రాజేశ్వరి, నాగేశ్వరి, కొమ్ముపాలెం శ్రీనివాసులు, అనంత రత్నం, రామకృష్ణ, ఓబులేష్, గుండాల నాయక్, ఆర్. చంద్రప్ప, రామరాజు, ప్రతాప్, కారుమంచి, నాగన్న, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీతిబాయి మృతిపై సిద్ధమైన నివేదిక

– నేడు కలెక్టర్‌కు అందజేసే అవకాశం

కర్నూలు సిటీ: కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై త్రిసభ్య కమిటీ విచారణ ముగిసింది. విచారణ నివేదికను నేడు కలెక్టర్‌కు అందజేయనున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. ఈ నెల 19వ తేదీన ప్రీతిబాయి కట్టమంచి స్కూల్ హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనపై విద్యార్థిని తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ కట్టమంచి స్కూల్ కరస్పాండెంట్‌తో పాటు, ఆ స్కూల్ డైరక్టర్లపై తాలూకా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. అలాగే విద్యార్థి మృతిపై విచారణకు కర్నూలు ఆర్డీఓ డి.హూసేన్ సాహెబ్, డీఈఓ తాహెరా సుల్తానా, సోషల్ వెల్ఫేర్ డీడీ ప్రసాద్‌రావులతో కూడిన త్రిసభ్య కమిటీని కలెక్టర్ సత్యనారాయణ ఈ నెల 20వ తేదీన నియమించారు. కమిటీ సభ్యులు 21వ తేదీన కట్టమంచి స్కూల్‌లో ఘటన స్థలాన్ని సందర్శించి పాఠశాల సిబ్బందిని విచారించారు. ఆదే రోజు సాయంత్రం ప్రీతిబాయి తల్లిదండ్రులను సైతం కమిటీ విచారించి నివేదిక సిద్ధం చేశారు.

జేఎల్‌జీ గ్రూపులకు రుణాలివ్వండి

– డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ల సమావేశంలో నాబార్డు డీడీఎం



సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం


కర్నూలు(అగ్రికల్చర్): రైతులతో జేఎల్‌జీ గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలని నాబార్డు డీడీఎం నగేష్ కుమార్ చెప్పారు. శనివారం జిల్లా సహకార కేంద్రబ్యాంకు సమావేశ మందిరంలో డీసీసీబీ బ్రాంచి మేనేజర్లు, సహకార సంఘాల సీఈఓలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన జేఎల్‌జీ గ్రూపుల అవసరాన్ని వివరించారు. గ్రూపు ప్రాతిపదికన రుణాలు ఇస్తే రికవరీకి అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. ఇప్పటి వరకు నాబార్డు ఆధ్వర్యంలో 10 జేఎల్‌జీలు ఉన్నాయని ఈ గ్రూపులు ప్రతి బ్రాంచ్, ప్రతి పీఏసీఎస్ పరిధిలో రైతులతో గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా సహకార కేంద్రబ్యాంకు సీఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ... డీసీసీబీ బ్రాంచి మేనేజర్లు జీఎస్‌టీపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమావేశంలో డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

29న సీపీఎస్ రద్దుకు దీక్ష

కర్నూలు సిటీ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల29న కలెక్టరేట్ ఎదుట నిరహార దీక్ష చేపట్టనున్నట్లు ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మన్న తెలిపారు. శనివారం ఈ నిరసనగా దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక సలాంఖాన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో ఎస్టీయూ జిల్లా సహాధ్యక్షుడు టి.జనార్దన్, ఆర్థిక కార్యదర్శి గోకారి, వెంకట్రాముడు, ఉస్మానియా బాషా, తదితరులు పాల్గొన్నారు.

డెంగీ విజృంభణ

- ఇప్పటి వరకు 33 మందికి వ్యాధి నిర్ధారణ
- 150 మందికి అనుమానిత చికిత్స
- బాధితుల్లో చిన్నారులే అధికం
- వేగంగా విస్తరిస్తున్న వ్యాధి



కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో డెంగీ జ్వరం విజృంభిస్తోంది. గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు అధికారిక లెక్కల ప్రకారం 150 మంది డెంగీ అనుమానిత వైద్యం అందుకోగా, అందులో 33 మందికి నిర్ధారణ అయ్యింది. అయితే వీరంతా అధికంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందిన వారు మాత్రమే. ప్రైవేటు ఆసుపత్రులు ఒకటి, రెండు మినహా ఇప్పటి వరకు డెంగీ కేసులు పంపించిన దాఖలాలు కనిపించడం లేదు. అక్కడకు డెంగీ కేసులు వచ్చినా అధికారులకు తెలియకుండా చికిత్స చేసి పంపిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఇప్పటి వరకు నిర్ధారణ అయిన 33 కేసుల్లో 29 మంది పిల్లలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. డెంగీ నిర్ధారణ అయిన ప్రాంతాల్లో కర్నూలుతో పాటు నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, బేతంచర్ల, డోన్, ఆత్మకూరు, కృష్ణగిరి తదితర ప్రాంతాలు ఉన్నాయి.

ఎప్పుడు ఆసుపత్రిలో చేరాలి

సాధారణ మనిషిలో ప్లేట్‌లెట్లు 1.50 లక్షల నుంచి 4.50 లక్షల వరకు ఉంటాయి. డెంగీ సీజన్‌లో ఈ రక్తకణాల సంఖ్య 10 వేలలోపు ఉంటే మాత్రమే జాగ్రత్తగా ఉండి, ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాలి. జ్వరం తగ్గినా కూడా వారం వరకూ అప్రమత్తంగా ఉండాలి. ఈ దశలో శరీరంలో వాపులు వస్తే మాత్రం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ఈ దశలో ఒంట్లో రక్తస్రావం మొదలై బీపీ తగ్గి ప్రాణాంతకమవుతుంది. ఈ దశలో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోవడమే ఉత్తమం.

డెంగీ ఎలా సోకుతుందంటే...!

ఏడిస్ ఈజిప్ట్ అనే దోమకాటు వల్ల డెంగీ సోకుతుంది. ఈ దోమ ఒంటిపై నల్లటి, తెల్లటి చారలు ఉంటాయి. దీనిని పులిదోమ అని కూడా అంటారు. ఇది శుభ్రమైన, నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెడుతుంది. సూర్యోదమైన రెండు గంటల వరకు, సూర్యోదయానికి రెండు గంటల ముందు మాత్రమే ఇది కుడుతుంది. ఇది కేవలం రెండు వారాలు మాత్రమే జీవిస్తుంది. ఇది తన జీవితకాలంలో మూడు సార్లు మాత్రమే గుడ్లు పెడుతుంది. ఈ దోమలు ఇంట్లో బట్టలు, పరుపులు, కర్టన్స్ వెనుక దాక్కుంటాయి.

నివారణ రసాయనాలు, నిధుల కొరత

డెంగీ కారక దోమల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా దాటవేస్తోంది. రెండో త్రైమాసికం ముగుస్తున్నా ఇప్పటి వరకు మొదటి క్వార్టర్ నిధులే విడుదల కాలేదు. దీనికితోడు దోమల నిర్మూలనకు వాడే రసాయన మందులనూ ఇప్పటి వరకు పంపించలేదు. దీంతో మలేరియా విభాగంతో పాటు పంచాయతీలు, మున్సిపాలిటీలు గతంలో మిగిలిన కొద్దిపాటి మందులను వాడుతున్నాయి. కర్నూలు నగరంలో అయితే కేవలం ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు నివాసం ఉండే ప్రాంతాల్లో మాత్రమే దోమల నివారణ చర్యలు చేపడుతున్నారు. దీంతో నగరం మొత్తం ప్రజలు దోమల బెడదతో అల్లాడుతున్నారు.

డెంగీ నిర్ధారణ ప్రాంతాల్లో చర్యలు



కర్నూలు మెడికల్ కాలేజిలోని మైక్రోబయాలజీ విభాగంలో ఎలీసా టెస్ట్ ద్వారా వచ్చిన డెంగీ నిర్ధారణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నాం. డెంగీ పాజిటివ్ కేసు వచ్చిన రోగి ఇంటి పక్కల 50 ఇళ్లల్లో పైరిత్రమ్ స్ప్రే చేస్తున్నాం. దోమలు ఎక్కువగా ఉంటే పంచాయతీల సహకారంతో ఫాగింగ్ చేస్తున్నాం. వెయ్యి జనాభాలో ఇద్దరి కంటే ఎక్కువ పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతంలో 45 రోజులకు ఒకసారి డీడీటీ స్ప్రే చేయిస్తున్నాం. జిల్లాలో సమస్యాత్మక డెంగీ ప్రాంతాలు 20 ఉన్నాయి. వీటన్నింటిలో డీడీటీ స్ప్రే చేయిస్తున్నాం.

–జె.డేవిడ్‌రాజు, జిల్లా మలేరియా అధికారి

అనుమానంతో ఊరి నుంచి గెంటేశారు

- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



చిన్నారితో సరోజ

వెల్దుర్తి రూరల్: తనపై అనుమానంతో అత్తింటి వారు ఊరి నుంచే గెంటేశారని సరోజ అనే మహిళ వాపోయింది. తనకు న్యాయం చేయాలంటూ శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. బాధితురాలి కథనం మేరకు.. మండలంలోని చెర్లకొత్తూరుకు చెందిన వడ్డె రామకృష్ణ, బేతంచెర్లకు చెందిన సరోజకు 20 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. వీరికి ఒక కుమారుడు(10), ఒక కుమార్తె(నెలన్నర) సంతానం. గతంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన భర్త మానసిక స్థితి సరిగా లేదు. మద్యానికి బానిసై భార్యపై అనుమానంతో వేధించేవాడు. ఇతడికి అత్త, బావ, బావ కుమారుడు తోడవడంతో వేధింపులు ఎక్కువయ్యాయి. నెలన్నర క్రితం పాపకు జన్మనిచ్చింది. ఈక్రమంలో వేధింపులు ఎక్కువడంతో పుట్టింటికి వెళ్లేందుకు తల్లిదండ్రులు లేకపోవడంతో చెర్లకొత్తూరులోనే ఇతరుల ఇంట్లో తలదాచుకుంది. అయితే ఊర్లో ఉండొద్దంటూ భర్త కుటుంబ సభ్యులు ఒత్తిడి చేశారు. దీంతో గత్యంతరం లేక పోలీసులను ఆశ్రయించింది. విచారించి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో బేతంచెర్లలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



మృతి చెందిన ప్రసాద్

శిరివెళ్ల: గంగవరం గ్రామానికి చెందిన కుమ్మరి ప్రసాద్(18) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్‌ఐ సుధాకరరెడ్డి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ధనుంజయకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రసాద్ పదవ తరగతి వరకు చదువుకుని తండ్రికి వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం వరి నారు మడికి నీళ్లు పెట్టేందుకు మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోలుకోలేక అక్కడే మృతి చెందాడు. చేతికొచ్చిన కుమారుడు మృతి చెండంతో ఆ కుటుంబం విషాదంలో మునిగి పోయింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నగరడోణలో మరో యువకుడు ..

చిప్పగిరి: విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నగరడోణలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మేకల నగేష్, రత్నమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. వీరిలో పెద్ద కుమారుడైన మేకల రఘు(23) ఐటీఐ పూర్తి చేసి స్థానికంగా విద్యుత్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గ్రామంలోని గాదిలింగ అనే రైతు పొలంలో కొత్తగా బోరు వేయించాడు. ఆ బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు లైన్‌మన్ సంజప్ప, రైతు గాదిలింప్పతో కలిసి రఘు పొలానికి వెళ్లాడు. అక్కడ కనెక్షన్ ఇచ్చి తిరిగి ఇంటికి వస్తుండగా, గాదిలింగ పొలంలో తెగి పడిన విద్యుత్ తీగ రఘు కాలిని తాకింది. దీంతో ఒక్కసారిగా రఘు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడి మృతివార్త తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు. చిప్పగిరి ఎస్‌ఐ మస్తాన్‌వలి, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్‌లు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన రఘు, (ఇన్‌సెట్) రఘు (ఫైల్)

దేవనబండలో వివాహిత..

దేవనబండ (పత్తికొండ రూరల్): దేవనబండ గ్రామానికి చెందిన ఈడిగ మల్లిక(27) అనే వివాహిత విద్యుదాఘాతంతో శనివారం మతి చెందింది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులు ట్రాలీ ఆటోలో పత్తికొండ నుంచి నీళ్లు తీసుకొచ్చి గ్రామంలో విక్రయిచేవాడు. అతడి భార్య మల్లిక వ్యవసాయ పనులకు వెళ్లేది. శనివారం ఉదయం పొలంలో వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటి కొచ్చింది. కుళాయిలకు నీళ్లు వదిలినట్లుగా గుర్తించి ఇంట్లోని విద్యుత్ మోటరు స్విచ్ ఆన్‌చేయగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మతి చెందింది. మృతురాలికి కుమార్తె శ్రావణి, కుమారుడు లోకేష్ సంతానం.

పేకాటరాయుళ్ల అరెస్టు

- రూ 1.54 లక్షల స్వాధీనం



పట్టుబడిన జూదరులతో పోలీసులు

చాగలమర్రి: ఆళ్లగడ్డ టౌన్ ఎస్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చింతల చెరువు రస్తాలోని ఓ ఇంటి మేడపైన పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వీరి నుంచి రూ 1.54 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. రెండు నెలల క్రితం అదే ఇంట్లో పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసి రూ.53 వేల నగదు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. మండలానికి చెందిన ఓ టీడీపీ నేత ఈ పేకాట స్థావరం నడుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇదిలా ఉండగా ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి శుక్రవారం చాగలమర్రి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పేకాటరాయుళ్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది పై కేసు నమోదు చేసి వారి నుంచి రూ 1.54 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఆళ్లగడ్డ సీఐ దస్తగిరిబాబు, ఎస్‌ఐ మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

స్నేహితుడి మృతిని తట్టుకోలేక విద్యార్థి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న మధు సుధాకర్(20)

కొలిమిగుండ్ల: ప్రాణ స్నేహితుడి మృతిని తట్టుకోలేక శనివారం కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంటలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కోవెలకుంట్ల మండలం వెలగటూరుకు చెందిన పూల మధుసుధాకర్(20) కోవెలకుంట్లలోని ఓ ప్రయివేట్ డిగ్రీ కళాశాలలో సెకండియర్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ప్రాణ స్నేహితుడు రమేష్ కూడా అక్కడే చదివేవాడు. రమేష్ నాలుగు రోజుల క్రితం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మరణాన్ని సుధాకర్ జీర్ణించుకోలేకపోయాడు. పదే పదే అతణ్ని జ్ఞాపకం తెచ్చుకుంటూ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం వినాయక చవితి పండుగ కోసం తుమ్మలపెంటలోని తన సోదరుని ఇంటికి వచ్చాడు. శనివారం అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి వెళ్లి శనగ మాత్రలు (విషపు గుళికలు) తీసుకుని తుమ్మలపెంటకు తిరిగివెళ్లాడు. తర్వాత అక్కడే వాటిని మింగాడు. అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు గమనించి తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా మారడంతో అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఐటీడీఏ సూపరింటెండెంట్ మృతి



మృతి చెందిన పార్థసారథి(ఫైల్)

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం ఐటీడీఏ సూపరింటెండెంట్ ఎడవల్లి పార్థసారథి(51) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి.. ప్రాజెక్టు కాలనీలో ఇంట్లో ఉండగా మధ్యాహ్నం సమయంలో గుండెపోటు రావడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందారు. తర్వాత సాయంత్రం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేరారు. వైద్యులు చికిత్స చేస్తుండగానే మరోసారి తీవ్రమైన గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఆయనకు భార్య కుమారి, పిల్లలు మంజుల, పావన సాయి ఉన్నారు. తాము సాగు చేసుకున్న అటవీ భూములను అటవీ భూ హక్కుల చట్టం కింద వారికి వర్తించేలా పార్థసారథి కృషి చేశారని చెంచు గిరిజనులు గుర్తు చేసుకున్నారు. గిరిజన గూడేలలో సోలార్ లైట్ల ఏర్పాటుకు ఆయన కృషి చేసినట్లు వారు పేర్కొన్నారు.

28 నుంచి మద్యం, బార్లు, కల్లు దుకాణాల బంద్

- కలెక్టర్ ఆదేశాలు

కర్నూలు(అగ్రికల్చర్): వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఈ నెల 29 నుంచి బార్లు, మద్యం, కల్లు దుకాణాలను బంద్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఆళ్లగడ్డ, నంద్యాల, పాణ్యం, ఆదోని, నందికొట్కూరు టౌన్, సున్నిపెంట ప్రాంతాల్లో 28 ఉదయం 6 గంటల నుంచి 30 ఉదయం ఆరు గంటల వరకు, కర్నూలు, కల్లూరులతో పాటు పందిపాడులోని ఐఎంఎల్ డిపోలను 1 ఉదయం 6 నుంచి 3 ఉదయం 6 గంటల వరకు బంద్ చేయాలన్నారు. మిగిలిన అన్ని మండలాల్లో 28 ఉదయం 6 నుంచి 29 ఉదయం 6 గంటల వరకు మూసివేయాలని సూచించారు.

కర్నూలు | ఆదివారం | ఆగస్టు | 27 | 2017
సాక్షి



గాజులపల్లెలో గుడిసెలోకి చేరిన వర్షపు నీటిని తోడేస్తున్న మహిళ



తడిచిపోతాం దేవుడా.. మహానందిలో భక్తురాలు



గొడుగే రక్షణగా....



ఆళ్లగడ్డలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం

జోరువాన

- జిల్లాలో విస్తారంగా వర్షాలు
- అవుకు, చాగలమర్రిలో భారీ వర్షం
- పొంగిన వాగులు, వంకలు,
- చెరువులు, కుంటలకు జలకళ
- పలు మండలాల్లో గణేశ్ నిమజ్జనానికి తొలగిన అడ్డంకులు

కర్నూలు (అగ్రికల్చర్):

ఎట్టకేలకు వరుణుడు కరుణించాడు. వర్షాకాలం మొదలైన 85 రోజుల తర్వాత జిల్లాలో భారీ వర్షం కురిసింది. ఆగస్టు నెల మొదటి నుంచి ఓ మోస్తరుగా కురుస్తున్న వరుణుడు రెండు రోజులుగా ఉద్ధృతం దాల్చాడు. ఈ నెల 24వ తేదీ(గురువారం) రాత్రి జిల్లాలోని వివిధ మండలాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఒకే రోజు 24.6 మి.మీ. వర్షపాతం నమోదు కావడం విశేషం. వివిధ మండలాల్లో విస్తారంగా వర్షాలు పడటంతో గణేష్ నిమజ్జనానికి నీటి సమస్య తీరింది. అవుకులో రికార్డు స్థాయిలో 20 సెంటీమీటర్లకు (200.2 మి.మీ.) పైగా వర్షపాతం నమోదైంది. దశాబ్దకాలంలో ఇంతటి భారీగా వర్షపాతం నమోదు కాలేదు. నంద్యాల డివిజన్‌లోని అవుకు, చాగలమర్రి, ఉయ్యాలవాడ, మహానంది, ఆళ్లగడ్డ తదితర మండలాల్లో కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. చాగలమర్రిలో కురిసిన కుంభవృష్టితో కుందూ, వక్కిలేరుతో సహా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. అతి భారీ వర్షాలతో చాగలమర్రి, అవుకు తదితర ప్రాంతాల్లో సాగు చేసిన పంటలు నీట మునిగాయి. బండి అత్మకూరు మండలం సంతజూటూరులో కురిసిన భారీ వర్షానికి మట్టి ఇళ్లు కూలిపోయింది. ఈ సంఘటనలో ఓ మహిళకు గాయాలయ్యాయి. గురువారం రాత్రి తుగ్గలి, ఆస్పరి మండలాలు మినహా అన్ని మండలాల్లో వర్షాలు కురిశాయి. శుక్రవారం రాత్రి బేతంచెర్ల, మిడుతూరు, వెల్దుర్తి మండలాల్లో మినహా మిగిలిన అన్ని మండలాల్లో వర్షాలు కురుశాయి. నంద్యాల డివిజన్‌తో పోలిస్తే కర్నూలు, ఆదోని డివిజన్‌లో అంతటి భారీ వర్షాలు లేకపోయినా సాధారణ వర్షం పంటలకు మాత్రం మేలు చేసినట్టే. దాదాపు జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షాలు పడటం రైతులకు ఊరట నిస్తోంది. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 135 మి.మీ. ఉండగా ఇప్పటి వరకు 123.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.



మహానందిలో వర్షంతో కళకళలాడుతున్న పసుపు పంట

24వ తేదీ రాత్రి నమోదైన వర్షపాతం వివరాలు (మి.మీ.)

మండలం	వర్షపాతం
అవుకు	200.2
చాగలమర్రి	150.2
ఉయ్యాలవాడ	75.6
మహానంది	74.8
ఆళ్లగడ్డ	63.6
సంజామల	58.6
బండిఆత్మకూరు	54,2
గోస్పాడు	52.6
నంద్యాల	42.0
దొర్నిపాడు	40.8
హొళగొంద	41.2
హాలహర్వి	32.8

శుక్రవారం రాత్రి ..

ఆదోని	28.0
ఆలూరు	25.0
ఆస్పరి	22.0
కోసిగి	21.2
చిప్పగిరి	21.0



మిడుతూరులో పొగాకు నాట్లు వేస్తున్న కూలీలు



సి.బెళగల్ సమీపంలో వర్షం కురుస్తున్న దృశ్యం



చాగలమర్రి మండలం ముత్యాలపాడు- శెట్టివీడు గ్రామాల మధ్య ఉప్పొంగిన అడ్డవాగు



అహోబిలం కొండల్లో నుంచి జాలువారుతున్న వర్షపు నీరు



మహానంది సమీపంలో పొంగిపొర్లిన పాలేరు వాగు



అవుకులో జలమయమైన రహదారి



ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరులో ఉధృతంగా ప్రవహిస్తున్న వక్కిలేరు

క్షీరసాగర మథనంలో ఉద్భవించిన గణపతి..
(కర్నూలు పప్పలబట్టి ప్రాంతంలో ఆకట్టుకున్న వినాయక విగ్రహం)



మహా గణపతిం మనసా స్మరామి!

మహా గణపతిం మనసా స్మరామి.. అంటూ భక్తులు గణేశుడికి స్వాగతం పలికారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం జిల్లాలో వాడవాడలా బొజ్జ గణపయ్య విగ్రహాలను నెలకొల్పి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, నంద్యాల తదితర పట్టణాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. వినాయకుడిని విభిన్నంగా ఆవిష్కరించి ఆకట్టుకుంటున్నారు. ఎక్కడ చూసినా చవితి సంబరాలు మిన్నంటాయి. గణేష్ రాకతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా వానలు కురుస్తుండటంతో పార్వతీ తనయుడు గంగమ్మను వెంటబెట్టుకొచ్చాడని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



హైలెస్సా..హైలెస్సా.. పడవలో పయనిస్తున్నట్లుగా..
కర్నూలు కాళికాంబ ఆలయంలో వినూత్న వినాయకుడు



అమ్మానాన్న ఒడిలో.. కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్‌లో..



ఆదోనిలో భరోసా గణేశుడు.. కరువు రైతును ఆదుకుంటూ



విద్యా ప్రదాత గణపతి.. నంద్యాలలో పుస్తకాలు, పెన్నులతో ఆవిష్కరణ



మహా గణపతి..
శ్రీశైలంలో మట్టి వినాయకుడు..



హనుమంతుడిపై..
కర్నూలుకుమ్మరి వీధిలో



జై భజరంగబలి..
ఆదోని హావన్నపేటలో పంచముఖ అంజనేయుడిపై..



వైద్యనాథుడిగా..
ఆత్మకూరు ఆర్యకటిక వీధిలో



పెళ్లికొడుకాయెనే.. పెళ్లి ఊరేగింపుగా కర్నూలు రంగరాజన్ వీధిలో..



పెళ్లికి గోరింటాకు పెట్టుకుంటూ.. కర్నూలు చిన్నమ్మ వారి శాల సమీపంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో..



మేరా భారత్ మహాన్.. కర్నూలు పింజరిగేరిలో



రైతు వినాయకుడు.. పత్తికొండ మండలం రామచంద్రాపురంలో..



గణనాథుడికి హారతి.. కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యనారాయణ పూజలు



తియ్యని గణేశుడు.. ఎమ్మిగనూరులో చెరకు గడలతో..



జయములివ్వు గణేశా.. కర్నూలు ప్రకాష్‌నగర్‌లో..

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ ఆది ITI పెద్దపాడు, కర్నూలు. 2017-18 సం॥గాను ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, సివిల్ ట్రేడ్‌ల యందు అడ్మిషన్‌ల కొరకై సంప్ర: 99482 68565, 95734 84244. చివరి తేది: 30-8-2017. [L-598246]

■ఉచిత సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ 2నెలల కోర్సులు, జాబ్స్ కల్పించబడును. ఉచిత భోజన వసతి. అర్హతః 10th ఆపైన, వయస్సుః 18-30 సం॥ సంప్ర॥ 98853 98774 [G-1031]

ఇంటర్ పాస్/ ఫెయిలైనా డిగ్రీ

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్శిటీల దూర విద్య ద్వారా B.Sc, B.A (All), B.Com, CA, BBM, BCA, B.Com-Gen రెగ్యులర్ & డిస్టెన్స్. హాస్టల్ కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కర్నూలు. 93937 28410. [L-598233]

COMPUTER EDUCATION



■ IT WISDOM (Vinayaka Chavithi Offer upto 30% DIS.) MS. Office, Photoshop, P.C H.W & N.W, C, C++, JAVA, .NET, Oracle, Autocad, Tally, DTP, DCA, ADCA, PGDCA etc., KNL - 97041 12524. [L-598752]

■ NIZAMMS (ISO Certified) : M.S. Office, DTP, Tally, Photoshop, C,C++, Java, Oracle, Hardware etc. Join NIZAMMS for the Best Computer Education. Near Raj Theatre, KNL. 98661 19944, 248444. [L-598248]

■ గత 29 సం॥లుగా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్న NICE COMPUTERS M.S.Office, DTP, Tally, H.W, AUTO CAD, C, C++, JAVA, Spoken English, Beside Sri Rama Talkies, KNL - 93968 61308 [L-598064]

TTC / HPT / TPT SEATS

■ 2016 - 17 TTC, (D.Ed), HPT / TPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. TTC కి అర్హత: ఇంటర్‌లో SC, ST 45%, BC, OC 50%. TPT కి అర్హత BA, స్పెషల్ తెలుగు, M.A (Telugu) HPT కి అర్హత: మధ్యమ, విశారద పాస్, ప్రిన్సిపల్, కర్నూలు. 93912 34134. [L-598802]

MATHS COACHING

■ B.Tech/Degree / Diploma / Inter వారికి Supply & Regulars కి; ECET - Long Term కి Coaching ఇవ్వబడును. Pass Guarantee, Krishna Nagar, KNL - 94905 42826. [L-598184]

SPOKEN ENGLISH

■ NIZAMMS. ISO Certified English Training Institute. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ & గ్రామర్ for all Competitive Exams. Near Raj Theatre, KNL. 98661 19944. [L-598247]

DISTANCE EDUCATION

■ AP Open / NIOS ద్వారా ఒకే సంవత్సరంలో 10th / Inter All Groups Pass గ్యారెంటీ. One Sitting Degree, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, B.Tech. శ్రీ సాయి అకాడమి. Cell: 99850 44790, 84999 43847. [L-598244]

Real Estate



■అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో సరసమైన ధరలలో ప్లాట్లు, ఇండ్లు, భూములు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్ర: J.Y. శాస్త్రి - 96762 11033. [L-598155]

■కోడుమూరు - గార్గేయపురం రోడ్‌ల లో తక్కువ ధరకే అప్రూవల్ కలిగిన ఓపన్ ప్లాట్లు & ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రః 93938 51299 [L-598222]

■కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3.కి.మీల దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. (33x40) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: క్రిష్ణమూర్తి - 95330 49765. [L-598243]

PLOT FOR SALE

■కర్నూలు, అశోక్‌నగర్, శ్రీకృష్ణ కాలనీ నందు 12.31 సెంట్లు, తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 95736 00152. [L-598031]

■ప్లాట్లు.. ప్లాట్లు.. ఓర్వకల్లులో సోలార్ రోడ్డు హైవేకు 1.5 కి.మీ. దూరంలో నూతన వెంచర్‌లో ప్లాట్లు కలవు. సైజు: 28x40 (2-56) సెంట్లు కేవలం 1,70,000/- మాత్రమే. సెల్: 81064 22930. [L-598751]

■కర్నూలు నడిబొడ్డులో చెన్నమ్మ సర్కిల్ హైవేకు దగ్గరలో 40 అడుగుల రోడ్డుకు 50x80 సైజు, 9 1/4 సెంట్ల ఉత్తరం ఫేసు ప్లాటు అమ్మబడును. సెల్: 87902 62374. [L-598170]

FLAT FOR SALE

■శ్రీ సాయిబాబా అపార్ట్‌మెంట్స్‌లో కేవలం 7 లక్షలకే & 8.5 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్, కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ వెనుక, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93934 84865, 88851 35679, [L-597239]

■Kurnool Near Nandyal Checkpost 3 BHK deluxe Flats with wood work & Car parking with All Aminities. Total 2nd Floor 6 flats. Opp. Good Shephered School. MS9 Sravani Heights. 99892 42603, 97013 34428 [L-598223]

HOUSE FOR SALE

■కర్నూలు, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో కొత్తగా నిర్మించిన 3 అంతస్థుల తూర్పు, దక్షిణం కార్నర్ బిల్డింగ్ అమ్మకానికి లేదా అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 91544 37081. [L-598177]

■Ready to Occupay డోన్ రోడ్డులోని రాగమయూరి గ్రీన్ ల్యాండ్స్ నందు 3 డూప్లెక్స్ ఇండ్లు 1740, 1260 sft గల ఇల్లు అమ్మబడును. సంప్ర: 94402 90323, 72074 70747. [L-598225]

■కర్నూలు N.R. పేట, రోడ్ నెం.9, ఉత్తరం ఫేసు గల 16.5x90 సైజు గల ఇండిపెండెంట్ ఇల్లు అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్ర: 84640 01242. [L-598028]

■కర్నూలు - నంద్యాల రోడ్‌లోని రాగమయూరి గ్రీన్ హిల్స్ ఫేజ్ - II లో అన్ని వసతులు గల డూప్లెక్స్ హౌస్ (ప్లాట్ నెం. 419) అమ్మబడును. సంప్ర: 94404 81877, 70957 67543. [L-598214]

■గణేష్ నగర్, వెంకాయపల్లె ఎల్లమ్మగుడి పరిధిలలో, నంద్యాల చెక్‌పోస్టు పరిధిలో మరియు నంద్యాల రోడ్డులో కేశవరెడ్డి స్కూల్ వెనుకాల, ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు. సెల్: 97045 00203. [L-598174]

SHOP FOR SALE

■కర్నూలు అలంకార్ ప్లాజా, పార్క్ రోడ్ నందు తూర్పు ఫేసు 3వ ఫ్లోర్‌లో ఆఫీసులకు అనుకూలమైన షాపులు నెం. 10, 11 & 12 (1008 sft) అమ్మకానికి కలవు. సంప్రః 94419 02567 [L-598061]

LAND FOR SALE

■కర్నూలు నుండి రాజధాని రోడ్డులో 12 కి.మీ. దూరంలో గార్గేయపురం దగ్గర తూర్పు ఉత్తరం సిమెంటు రోడ్డు కల్గిన 1 ఎకరా 46 సెంట్లు, పొలం అమ్మకానికి కలదు. ధర: 60 లక్షలు, సెల్: 87902 62374. [L-598169]

LEASE / RENT

■A/c రెస్టారెంటు Fully ఫర్నీష్డ్, బేకరి మరియు తయారి మిషన్స్‌తో కలవు. రాజ్ విహార్ సెంటర్, పాత RTC డిపో, కర్నూలు సంప్ర: 86860 37755. [L-598191]

■ In Kusupati Nagar Apoorva Rohini Plaza, NH-44, Bhagyalaxmi Gas Agen upstair 1st Floor 695 Sft @ Common Area E/S/W Face for Office, Instituts. Finance Co, Medical Agen, Mini Bank. Ph: 9885520976, 9948729987. [H-691565]

TO-LET

■సంతోష్‌నగర్ లోపల ఇంటర్నేషనల్ స్కూల్ బిల్డింగ్ పర్మిషన్‌తో, ఫర్నీచర్‌తో సహా బాడుగకు ఇవ్వబడును. అర్జెంట్‌గా సంప్ర: 77029 66308. [L-598029]

■కర్నూలు - అశోక్‌నగర్, శ్రీకృష్ణ కాలనీలో పార్కు ప్రక్కన గల 2BHK కారు పార్కింగ్, అన్ని వసతులు గల ఇల్లు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 93940 88001 [L-598219]

■కర్నూలు, సంతోష్‌నగర్ 2వ లైన్‌లో మెయిన్ రోడ్డు, చాలా పెద్ద బిల్డింగ్, 5 ఫ్లోర్స్ కాలేజీ, స్కూల్స్, బ్యాంకు, ఆఫీసులకు అనుకూల మైనవి. 10,000 sft. 94402 92960, 77029 66308. [L-598026]

Services

ASTROLOGY

■మీఇల్లు చూసి అంతాకొలిచి వాస్తుమార్పులు చెప్పబడును.కొత్త ఇంటిప్లానులు100% గ్యారంటితో ఇవ్వబడును. వాస్తు ప్రకారం నిర్మించుకున్నట్లే అయితే గొప్ప అదృష్టం పొందగలరు. వాస్తుశాస్త్ర నిపుణులు ఎం. మున్నెయ్య. Ph: 96409 64570 [G-609525]

PATTU SAREESS



■ కాంచీపురం C.M శిల్క్స్:- కంచిపట్టు వెడ్డింగ్ సేల్స్ కంచిపట్టు, ఇక్కత్ పట్టు, ఉప్పాడ పట్టు, సాఫ్ట్ పట్టు, లైట్ వెయిట్ పట్టు, ఫ్యాన్సీ పట్టు, డిజైనర్ పట్టు, కంచి సొసైటీ పట్టు చీరలు కలవు. మించిన్ బజార్, కర్నూలు. 99496 32101. [L-598023]

BUSINESS SERVICES



GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8490]

BUSINESS OFFER

■ Wonderful Business Oppertunity waiting for you simple work good income daily earn 1500 part/ full time students MBA and unemployed. Cell : 91218 27604 [L-598216]

మిగతా 11 లో

'సాక్షి' హెల్త్ కేర్



GENERAL & LAPAROSCOPIC SURGEON

■ డా॥ జవాద్ హుస్సేన్, MBBS, MS, (Gen.) FAGE (Manipal), FICS, FMAS. స్పెషాలిటీస్ ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్ కేర్, పైల్స్ మొ॥ సంప్ర: S.J. హాస్పిటల్, సుంకేసుల రోడ్డు, కర్నూలు. సెల్: 98492 17882. [L-597207]

■ ★ Dr. M.D. జిలానీ M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం, అపెండెక్స్, మొలలు మొ॥. ★ డా॥ఫెహమీనా, (M.D.) గర్భిణి & స్త్రీ వ్యాధి నిపుణులు. K.G.N. హాస్పిటల్, K.V.R. గార్డెన్, కర్నూలు. 94417 64542. [L-597223]

ACUPUNCTURE

■ డా॥ సయ్యద్ సర్ఫరాజ్ M.D, (ACU) BPT, DAMS అన్ని కీళ్ళ నొప్పులు, ఆస్తమా, తలనొప్పి, గ్యాస్ ప్రాబ్లమ్ మొ॥ వ్యాధులకు చికిత్స. రైల్వే స్టేషన్ మసీదు ఎదురుగా, నర్సింహారెడ్డి నగర్ కర్నూలు. 99666 47847 [L-598022]

■ డా॥ ఎస్.నూర్ అహమ్మద్ (ACU) PRDAT, ప్రాక్టీషనర్స్, గ్యాస్ ట్రబుల్, కీళ్ళ నొప్పులు, సయాటిక, చర్మవ్యాధులు, పైల్స్, ఎత్తు పెరగడం మొ॥. Hijama & కప్పింగ్ థెరపి, కృష్ణానగర్, SBH ప్రక్కన, కర్నూలు. 94906 01837. [L-597028]

KIDNEY SPECIALIST

■ డా॥ పి.ఎల్.వెంకటపక్కిరెడ్డి MD, DM మూత్రపిండ వ్యాధి నిపుణులు, బిపి, షుగర్, సంబంధిత కిడ్నీ వ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, కిడ్నీ మార్పిడి, ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ నెఫ్రోప్లస్ చేయబడును. సంప్రః స్మరణ్ కిడ్నీకేర్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 81066 51292. [L-598156]

ORTHOPEDIC SURGEON

■ డా॥ రాజేష్‌కుమార్, MS, Ortho Fellowship in Joint Replacement Surgery (సన్‌షైన్ హాస్పిటల్ Hyd) విజయ డయాగ్నోస్టిక్స్ దగ్గర, గాయిత్రి ఎస్టేట్ కర్నూలు. 99492 47168. [L-597204]

PHYSICIAN

■ డా॥కె.చంద్రమౌళీరెడ్డి MD, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ 10am-2pm & 5-9pm ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518-230794 [L598237]

PHYSIOTHERAPHY

■ డా॥ రాఘవేంద్ర, BPT, MPT (Neuro), MI AP., వెన్నునొప్పి, మోకాళ్ళ నొప్పులు, మెడమ నొప్పులు, కీళ్ళ నొప్పులు, సయాటికలకు ఆపరేషను లేకుండా చికిత్స చేయబడును. జీవన్ హాస్పిటల్, కొత్తబస్టాండ్ దగ్గర, కర్నూలు సెల్: 99496 30309. [L598754]

SKIN

■ డా॥ ఎస్.కొండారెడ్డి, M.D., D.D., చర్మ వ్యాధుల నిపుణులు,ప్రొఫెసర్ (Retd.) క్లినిక్ : అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను N.R.Peta,కర్నూలు. చర్మవ్యాధులు, HIV / ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు చూడబడును. 08518-228666, 89787 66142. [L-598153]

■ డా॥ యం. సుబ్రమణ్య స్వామి, M.D. రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా బట్టతలపై ROBOTIC FUE టెక్నిక్ ద్వారా వెంట్రుకలు అమర్చబడును. క్లినిక్: బిర్లాగేట్ బస్‌స్టాప్ ఎదురుగా, గుత్తిరోడ్, కర్నూలు. 98662 37227 / 275507 [L-597225]

AYURVEDIC

■ డా॥ జి.అమర్‌నాథ్ M.D, సయాటిక చర్మవ్యాధులు, పైల్స్, సోరియాసిస్ మొ॥లగు వ్యాధులకు సంప్ర: శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R. కాలనీ, కర్నూలు - 94408 50025. [L-597244]

■ సాయిఈశ్వర్ మల్టీస్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్ పంచకర్మ సెంటర్ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద చికిత్స డా॥ ఎ. రాజేంద్ర ప్రసాద్, దేవ నగర్ రైల్వే గేట్ దగ్గర, కర్నూలు 9885945044 [L-598157]

■ యోగా ఋషి బాబా రాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వేద చికిత్స డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం సంప్ర: పతాంజలి చికిత్సాలయం,పాత కంట్రోల్ రూం దగ్గర, కోట్ల సర్కిల్, కర్నూలు. 98856 22516, 226641 [L-598154]

మానసిక వైద్య నిపుణులు

■ Dr.Hari's, Nuero Mind Clinic మానసిక ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జిటి, టెన్షన్, మానియా, మతిమరుపు, తెలియని భయాందోళనలు, నిద్రలేమి, సెక్స్ సమస్యలకు సంప్ర: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ దగ్గర, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 84999 83083 [L-597229]

సంతానం లేని వారికి శుభవార్త!

■ Dr. మిద్దె శ్రీనివాసులు M.B.B.S., M.S., Gen. Sur. D.G.O. సంతానం లేని దంపతులు అతి తక్కువ ఖర్చుతో మాదగ్గర ట్రీట్‌మెంట్ తీసుకొని సంతాన సాఫల్యత పొందిన వారు 609 మంది. (1-5 సం॥ వారు 444, 6-10 సం॥ల వారు-116. 11-15 సం॥ల వారు-38, 16-25 సం॥ లవారు- 11) కాన్పులు, సిజేరియన్, హిస్ట రెక్టమి, ట్యూబెక్ట మి, వాసెక్టమి, ట్యూబో ప్లాస్టి, అపెండెక్టమి, వరిబీ జము, వెరికోసిల్, రొమ్ముగడ్డలు, హెర్నియా వ్యాధులకు ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో చేయబడు ను. సంప్ర: లక్ష్మిశ్రీనివాస హాస్పిటల్, సర్వేపల్లి స్కూల్‌లైన్, క్రిష్ణానగర్, కర్నూలు. 98480 76085. [L-598063]

GYNECOLOGY

■ఉచిత కన్సల్టేషన్ గర్భిణీ, స్త్రీ వ్యాదులు, సంతాన లేమి వారికి ప్రతి రోజు సా॥ 7 గం॥ల నుండి 8 గం॥ల వరకు ఉచిత కన్సల్టేషన్, చికిత్స. డా॥ వై.శ్రీలక్ష్మి, M.S., (OBG & GYN) గర్భిణీ, స్త్రీ వ్యాధి నిపుణులు & ల్యాప్రోస్కోపిక్ సర్జన్, సాయి శ్రీనివాస హాస్పిటల్, ఇన్‌కం టాకీస్ ఆఫీసు ఎదురుగా, N.R.పేట, కర్నూలు. 83745 07821, 94407 77089. [L-598199]

■ డా॥కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. సా॥5-9 వరకు సంప్రః శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518-230794 [L-603452]

CHILDREN & SKIN SPECIALIST

■ డా॥ N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp బాలాజి నర్సింగ్ హోమ్, N..R. పేట, కర్నూలు. ఫోన్: 08518 -225031, సెల్: 98491 46647. [L-598021]

ENDOCRINOLOGIST & DIABETOLOGIST

■ Dr. G.రాజగోపాల్ M.D,D.M, ఎండోక్రైనాలజీ, ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు. సంప్ర: శ్రీ రిధి ఎండోక్రైన్ & డయాబెటిస్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్, N.R. పేట, కర్నూలు. 94405 81259, 95533 99402. [L-597228]

■డా॥పి.శ్రీనివాసులు, MD.DM (PGI ఛండీఘర్) రాయలసీమలో సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్&షుగర్ వ్యాధి నిపుణులు.వంశీ డయాబెటిక్, ఎండోక్రైన్&మెటర్నిటి సెంర్, విశ్వభారతి హాస్పిటల్ ప్రక్కన. గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 229922, 234567, 93933 95515 [L-597227]

CANCER SPECIALIST

■ డా॥ బి.రవీంద్ర బాబు. M.S. Mch Surgical Oncology, క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు. (రాయలసీమలో ఏకైక క్యాన్సర్ సర్జన్. సంప్ర: రవీస్ క్యాన్సర్ కేర్, N.R. పేట, శ్రీలక్ష్మి మెడికల్స్ జనరల్స్ పైన, కర్నూలు. 88975 39376. [L-597224]

JOINT REPLACEMENT SURGEON

■ EMPLOYEES HEALTH SCHEME (ఉద్యోగ శ్రీ) ద్వారా "ఉచితంగా" కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును. డా॥K.N.రవిప్రసాద్, M.S. ORTHO, Fellowship in Joint Replacements (DEPUY), శ్రిత ఆర్థోపెడిక్ సెంటర్, డా॥ W.సీతారాం క్లినిక్ ఎదురుగా, ధర్మపేట రోడ్, కర్నూలు.98852 94636 [L-597226]

10వ పేజీ తరువాయి

BUSINESS OFFER

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర|| రేవతి - 91339 44326 & 91339 39826. [R-169]


■చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884226]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

పుట్టగొడుగుల పెంపకం మష్రూమ్ డీలర్‌షిప్

■పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంక్షన్లకు, మష్రూమ్ సప్లైయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007. [C-617201]

చికెన్ సెంటర్



■మధు చికెన్ సెంటర్: బ్రాయిలర్, నాటుకోడి, కంజులు, స్కిన్‌లెస్ మరియు కాల్చిన కోడి హోల్‌సేల్ & రిటైల్ ధరలలో లభించును. సంప్ర: ఎస్‌పిపి క్యాంప్ గేట్ ఎదురుగా, బళ్ళారి రోడ్డు, కర్నూలు. 94403 96739 [L-598158]

A/C, ఫ్రిజ్‌లు రిపేరి



■మయూరి హోం సర్వీసెస్ అన్నిరకాల కంపెనీల ఎ.సిలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు మీ ఇంటి వద్దకే వచ్చి రిపేరు చేయబడును. పాతవి కొనబడును. 9490326465, కర్నూలు. [L-597168]

SEPTIC TANK



■సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని||లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, బంగారు పేట, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-598242]



■కర్నూలు టౌన్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు ఆఫీసులో పని చేయుటకు మహిళా కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. బళ్ళారి చౌరస్తాలోగల ఆఫీసు నందు సంప్ర: 94942 22218. [L-598025]

■అపోలో మెడికల్ సెంటర్, N.R. పేట, కర్నూలు నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్రదించండి. 98495 24727. [L-598166]

■కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఇంటర్వ్యూ తేది: ఆగస్టు 27 ఆదివారం ఉదయం 10.00 గం||లకు సంప్ర: ట్రెడ్జ్ IT, సప్తగిరి నగర్, కర్నూలు. 89775 36367. [L-598807]

■GR POLYPLY కంపెనీకి PVC PIPE ఆపరేటర్, మెకానికల్ ఇంజనీర్లు కావలెను సంప్రదించండి. 81430 90591. [L-598808]

■కర్నూలు - సీతారాంనగర్‌లోని (51 - 967 - A5 - 4) ఇంట్లో పని చేయుటకు వంట / పని మనిషి, వాచ్‌మెన్ కావలెను. ఇద్దరికీ జీతం: 9,000 - 10,000/- + వసతి కలదు. సంప్ర: 94940 90202. [L-598806]

■ప్రముఖ కంపెనీలో కారు డ్రైవర్‌గా వర్క్ చేయుటకు నంద్యాలలో నివాసం ఉండే మూడు సంవత్సరాల అనుభవం గల డ్రైవర్ కావలెను. సంప్ర: కర్నూలు - 99898 34433. [L-598198]

■S.L.V. గ్రూప్ నంద్యాల, కోవెలకుంట్ల, బనగానపల్లె బ్రాంచ్‌లో వర్క్ చేయుటకు ఆఫీస్ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, వయస్సు: 20-45, మంచి జీతం. 96763 07697. [L-598195]

■కర్నూలు - కొత్త బస్టాండ్ దగ్గరలోని ప్రముఖ కాలేజీలో పని చేయుటకు వంట మాస్టర్లు భార్య, భర్తలు / లేడీస్, లేడీస్ స్వీపర్లు కావలెను. సెల్: 85198 14337. [L-598245]

■B.Ed చదివి, అనుభవం వున్న మహిళా టీచర్ - 5వ తరగతి అమ్మాయికి హోమ్ ట్యూషన్‌కై (6-8pm, Sal: 2000 P.M) కర్నూలు సిటీలో నంద్యాల చెక్‌పోస్టు పరిదిలో వారు సంప్ర: 80992 88120. [L-598249]

■కర్నూలు టౌన్‌లోని ప్రముఖ జ్యూవెలరీ షాప్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. కర్నూలు టౌన్ వారు మాత్రమే సంప్ర: 99082 22344. [L-598250]

■కొత్తగా ప్రారంభించిన మా బ్రాంచిలో పని చేయుటకు 39 మంది స్త్రీ/పు లు కావలెను. జీ|| 10 వేలు + కమీషన్ 4200 + బోనస్ + ఫ్రీ రూం. అర్హత: 10th - Degree, Diploma/, ITI (P/F) శ్రీనివాస టాకీస్ ఎదురుగా, కల్లూరు రోడ్, కర్నూలు - 95502 50229. [L-598200]

■నెల్లూరు, నాయుడుపేటలోగల Spare parts ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను. అర్హత: 10, వయస్సు: 20-45, 8 గంటలు డ్యూటీ, జీతం: 8-10 వేలు. రూము + భోజనం ఫ్రీ. సెల్: 97050 94215. [L-598194]

■కర్నూలు జిల్లా మరియు అన్ని మండలాల యందు మా సైన్స్ ల్యాబ్ పరికరములు అన్ని రకాల విద్యా సంస్థలకు పరిచయం చేయుటకు ఇంటర్ - డిగ్రీ సైన్స్ మరియు MBA చదివిన యువకులు కావలెను. పర్మినెంటు ఉద్యోగం. జీతం + TA ఇవ్వబడును. మీ పూర్తి బయోడెటా + ఫొటో తప్పనిసరి. ఫోన్ నెంబర్‌తో ముందుగా 2 రోజులలోపల మా Mail కు పంపవలెను. madhuscientificlab@gmail.com. Cont: Madhu Scientific Lab, Opp: Central Plaza, KMC Complex, Kurnool. Ph: 08518 - 279327, 94409 10779. [L-598193]

■శ్రీశైలంలోని ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం + వసతి + OT. వయస్సు: 50 సం||లోపు. 99661 24545, 91002 28311. [L-598239]

■ఆటో మొబైల్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్టు, మెకానిక్స్ కావలెను. సంప్ర: శివాని ఆటో మోబైల్స్, కర్నూలు. సెల్: 88861 13221, 98854 67349. [L-598180]

■విలేకరులు కావలెను. త్వరలో ప్రారంభం కానున్న పబ్లిక్ వాయిస్ దినపత్రికకు అన్ని మండలాలకు విలేకరులు, యాడ్ సిబ్బంది కావలెను. 94901 97028, 70364 21970. [L-598128]

■కర్నూలు, హైదరాబాద్‌లో పని చేయుటకు విద్యార్హతనుబట్టి లోకల్ మరియు నాన్ లోకల్‌లో మంచి జీతం వివరాలకు సంప్ర: కర్నూలు - 97010 32171, 90307 73663. [L-597094]

■GST సువిధ కేంద్రాలు భారత ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న GST సువిధ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. అడిటర్లకు, ఇంటర్నెట్ సెంటర్లకు సువర్ణ అవకాశం. వివరాలకు సంప్ర: 96662 91198, 96662 91168. [L-598163]

■GST సువిధ కేంద్రాలు భారత ప్రభుత్వం చే ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. ఔత్సాహిక వ్యాపారులకు మరియు నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం. సంప్ర: 80997 71511, 94941 94102. [L-155]

■Manpower కావలసిన వ్యాపార సంస్థలవారు వెంటనే సంప్రదించండి: మా సంస్థ నందు అన్ని రకాల అర్హతలు గల నిరుద్యోగ అభ్యర్థులు కలరు. క్యాషియర్స్, సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, డెలివరీ బాయ్స్, వెయిటర్స్, కలెక్షన్ ఏజెంట్స్. మా సంస్థ నందు జాబ్ కావాల్సిన నిరుద్యోగులు కూడా సంప్ర: LEYA JOB CONSULTANCY. 81427 08091. [L-598240]

■Wanted B-Pharma or D-Pharma Graduates to work as a Full time Pharmacist in Our Pharmacy. Contact: 77991 70419. [L-598805]

■Wanted Duty Doctors. Cont: Clear Skin Hair & Laser Centre, Narayana murthy Petrol Bunk Opp: Line, Vidyanagar, KNL - 93938 27032, 08518-221300 [L-598753]

■Wanted Lady Receiptionist with Good English Knowledge. (Qly: Degree) to work at Sirisha Hospital, 3rd Line, Beside Appollo Hospital, N.R.Peta, Kurnool. [L-598161]

■Wanted Teachers to Teach Nursery to 3rd Classes. Attractive Salary. Cont: UMAR CREATIVE School, Kurnool. 92916 97786, 278786. [L-598809]

■Wanted E.M. Teachers for UKG & 5th to 7th Class Maths Teacher. Cont: Adithya School, Kallur, Kurnool. Cell: 94901 30596. [L-598197]

■Wanted Accountant Cum Office Incharge M/F Must be Fluent in English Please Cont: 85209 73729 or Send Your Resume to shragencies05@gmail.com [L-598241]

■A well reputed educational group require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■నెల్లూరు, హైద్రాబాద్ వృద్దుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్, భార్యభర్తలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 95424 45666. [NA-7130]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■అప్పా పోలీస్ అకాడమీ సమీపంలో ఉన్న శ్రీనిధి ఇంటర్ నేషనల్ స్కూలు కొరకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 7500+W/Off+ఉచిత భోజన వసతి. 9133079995, 9848503670. [H-693791]

■విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు కర్నూలుటౌన్, ఆథోనిలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధా న్యత. ✆ 80961 85999, 83675 56999 [B-587]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి మొక్క జీవనాధారమే

● చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పీ.కే సారంగి ● గార్గేయపురం జెడ్పీ హైస్కూల్‌లో 'వనం- మనం'



మాట్లాడుతున్న అటవీశాఖ కన్జర్వేటర్ సారంగి

కర్నూలు సీక్యాంప్ :

మొక్కలు దివ్య ఔషధాలని, వాటితో మానవాళికి మంచి అనుబంధం ఉందని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పీ.కే. సారంగి అన్నారు. ప్రతి మొక్కా జీవనాధారమేనని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కర్నూలు మండలం గార్గేయపురం జెడ్పీహైస్కూల్లో శనివారం 'వనం-మనం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను కాపాడితే అవి మనల్ని కాపాడతాయని తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, పాఠ్య పుస్తకాల ద్వారా వాటి ఆవశ్యకతను తెలియజేయడం వల్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందన్నారు. దీంతోపాటు నెలకోసారి ఫారెస్ట్, పార్క్‌లకు తీసుకెళ్లి విద్యార్థులకు ప్రత్యక్ష పరిజ్ఞానం కల్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ ఉన్నతాధికారులు గోపీనాథ్, యశోదాబాయ్, చంద్రశేఖరరావ్, వెంకటేశ్వర్లు, ఉపాధాయులు రాజేశ్వరి, నాగరాజరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై లింగాకర్షక బుట్టలు మంజూరు

కర్నూలు(అగ్రికల్చర్): పత్తి పైరుకు సోకిన గులాబిరంగు పురుగు ఉనికిని గుర్తించేందు కోసం వ్యవసాయశాఖ జిల్లాకు 2.05 లక్షల లింగార్షక బుట్టలను మంజూరు చేసింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో విస్తారంగా పత్తి సాగైంది. సాధారణ సాగు 2.08 లక్షల హెక్టార్లుండగా 2.18 లక్షల హెక్టార్లలో సాగుచేశారు. నీటిపారుదల కింద సాగైన పత్తిలో గులాబిరంగు పురుగు బెడద తీవ్రంగా ఉంది. నివారణ చర్యలకు ముందుగా పురుగు ఉనికిని గుర్తించాల్సి ఉంది. పురుగు ప్రమాదకర స్థాయిలో ఉంటే తగిన సస్యరక్షణ పద్ధతులు పాటించాలి. ఇప్పటి వరకు జిల్లాకు లింగాకర్షక బుట్టలు కేటాయించకపోవడం వల్ల గత ఏడాది మిగిలిన వాటిని వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ తాజాగా 20,500 హెక్టార్లకు 90 శాతం సబ్సిడీపై మంజూరు చేసింది. హెక్టారుకు 10 ప్రకారం వీటిని సరఫరా చేస్తారు. ఈ లెక్కన జిల్లాకు 2.05 లక్షల లింగాకర్షక బుట్టలు మంజూరయ్యాయి. వీటి పూర్తి ధర రూ.37.52 ఉండగా 90శాతం సబ్సిడీ ఇస్తారు. అలాగే ఏరల పూర్తి ధర రూ.11.31 ఉండగా 90 శాతం సబ్సిడీ ఉంటుంది. సబ్ డివిజన్ వారీగా ఇండెంటు తీసుకొని సరఫరా చేస్తామని జేడీఏ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. వీటిల్లో వరుసగా మూడు రోజుల పాటు రెక్కల పురుగులు 10 ప్రకారం కనిపిస్తే పురుగు తీవ్రత ఎక్కువగా ఉన్నట్లుగా భావించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

జిల్లాకు రైతురథం అదనపు కోటా

● 338 ట్రాక్టర్లు కేటాయింపు
● ఇప్పటి వరకు 703 దరఖాస్తులు

కర్నూలు(అగ్రికల్చర్): రైతురథం పథకం కింద ప్రభుత్వం జిల్లాకు అదనంగా 338 ట్రాక్టర్లు కేటాయించింది. జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలుండగా కర్నూలుకు సాగు భూములు లేవు. మిగిలిన 13 నియోజక వర్గాలకు ట్రాక్టర్లు కేటాయించారు. తొలుత నియోజక వర్గానికి 40 ప్రకారం 520 ఇవ్వగా, తాజాగా మరో 338 కేటాయించారు. మొత్తంగా నియోకవర్గానికి 66 ప్రకారం 858 ట్రాక్టర్లు మంజూరయ్యాయి. అయితే నియోజకవర్గ పరిధిలోని మండలాల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్.. ట్రాక్టర్లను కేటాయిస్తారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు మీసేవ కేంద్రాల ద్వారా 703 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 4వీల్ డ్రైవ్ ట్రాక్టరుకు రూ.2లక్షలు, 2 వీల్ డ్రైవ్ ట్రాక్టరుకు రూ.1.50 లక్షల సబ్సిడీ ఉంటుంది. కనీసం రెండెకరాల భూమి కలిగిన రైతులు మాత్రమే ఇందుకు అర్హులని వ్యవసాయాధికారులు తెలిపారు.

కాలేయ వ్యాధులకు నేడు ఉచిత వైద్యశిబిరం

కర్నూలు(హాస్పిటల్): కాలేయ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు అపోలో హాస్పిటల్(హైదరాబాద్) గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ సోమశేఖరరావు కుదరవల్లి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు ఎన్ఆర్ పేటలోని రెయిన్‌బో వ్యాక్సిన్ హౌస్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

మహిళల ప్రగతికి ప్రాధాన్యం

● ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం సీఈఓ షకీల ● సభ్యుల సమస్యలపై 31న మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ షకీల

కర్నూలు సీక్యాంప్ : మహిళలను ఆర్థికంగా పరిపుష్టి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం సీఈఓ షకీల అన్నారు. దేవనగర్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 31న పాత ఖాతాదారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటాధనంతోపాటు ఏడాది సీనియారిటి కలిగిన మహిళలు పాస్ పుస్తకాలతో సమావేశానికి రావాలని కోరారు. సంస్థ నిర్వహణ, నష్టాల భర్తీపై చర్చించి సభ్యుల అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. సంఘం సభ్యులు రమిజాబి, మహబూబ్‌బాషా, మణి, లలిత,రేణుకాబాయి, రాములమ్మ, శమీమ్, లీగల్ అడ్వైజర్ సాత్రిసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ రహమత్‌బీ, డైరెక్టర్ ఫాతిమాబి పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు కొత్త పింఛన్ పథకాలు

కర్నూలు(అర్బన్): బ్రాహ్మణులకు కొత్తగా రెండు పింఛన్ పథకాలు అమలు కానున్నాయని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భర్తను వదలి ఎలాంటి ఆధారమూ లేని ఒంటరి మహిళలు, వృద్ధాశ్రమంలో ఉంటూ ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ తీసుకుంటున్న వారికి కూడా కార్పొరేషన్ ద్వారా నెలకు రూ.2 వేలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అదనంగా పింఛన్ పొందాలనుకుని.. అర్హత కలిగిన వారు ఈ నెల 31లోగా విడాకుల పత్రం, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కర్నూలులోని బంగి అనంతయ్య కాంప్లెక్స్‌లో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.


మాధవనగర్‌లో..గణపయ్యకు గౌరు దంపతుల పూజలు


వన్‌టౌన్‌లో..మయూర వినాయకుడు



కుమ్మర వీధిలో..పులులపై గణపయ్యస్వారీ, త్రిమూర్తి అవతారంలో గణపతి


రాంబొట్ల దేవాలయం వద్ద కృష్ణవతారం


పాతబస్తీలో.. వెంకన్నరూపం

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా

కర్నూలు(న్యూసిటీ)/అర్బన్/కల్లూరు రూరల్/ ఓల్డ్‌సిటీ/ వైఎస్‌ఆర్ సర్కిల్: వినాయక చవితి ఉత్సవాలు నగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం వాడవాడలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖులు, అధికారులు గణపయ్యను దర్శించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. రాత్రిపూట వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.


మార్కెట్‌యార్డులో.. ఆకట్టుకుంటున్న రైతు వినాయకుడు

- జిల్లా పరిషత్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి జెడ్పీచైర్మన్ మల్లెల రాజశేఖర్ దంపతులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ప్రతాపరెడ్డి, పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు దస్తగిరిబాబు తదితరులు పూజలు నిర్వహించారు.
- మార్కెట్‌యార్డులో రైతులు, కమీషన్ ఏజెంట్లు సంయుక్తంగా రైతు వినాయకుడిని ఏర్పాటు చేశారు.
- మద్దూరునగర్ పాలకొట్టాల వీధికి చెందిన విద్యా గణపతి భక్త బృందం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, పాల్గొన్నారు.
- మాధవనగర్‌లో ఏర్పాటుచేసిన వినాయకుడికి వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, గౌరువెంకటరెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు చేశారు.


జెడ్పీలో.. జిల్లా పరిషత్ చైర్మన్, అధికారులు


గోరక్షణశాలలో.. దేశాదాయశాఖ ఈఓ


రోజావీధిలో.. వానలు కురవాలని స్థానికుల పూజలు


సీ క్యాంప్ సెంటర్‌లో.. భగీరథుని ప్రయత్నం


గొందిపర్లలో.. ఎంపీ టీజీ వెంకటేష్ కుటుంబసభ్యులు

మతసామరస్యానికి ప్రతీక నగరం

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కర్నూలు నగరం మతసామరస్యానికి ప్రతీక అని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ మస్తాన్‌వలి పేర్కొన్నారు. బాలాజీ నగర్‌లోని మదీనా ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో ఆల్‌మేవా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బి.షంషుద్దీన్ అధ్యక్షతన మతసామరస్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కర్నూలు సిటీ: నంద్యాల ఉప ఎన్నికల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందిన తరిగోపుల జడ్పీ ఉన్నత పాఠశాల టీచర్ చక్రపాణి కుటుంబాన్ని ఆదుకోవాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.కరుణానిధి మూర్తి, భార్గవరామయ్య కోరారు. ఈమేరకు శనివారం ఆ సంఘం నాయకులు కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు, కమలాకర్‌రావు వేర్వేరు ప్రకటనలో చక్రపాణి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు

కర్నూలు(హాస్పిటల్): గర్భిణిలు, స్త్రీ వ్యాధిగ్రస్తులకు, సంతానలేమి సమస్యలున్న వారికి ప్రతిరోజూ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు గైనకాలజిస్టు డాక్టర్ వై. శ్రీలక్ష్మి శనివారం ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఎన్‌ఆర్ పేటలో ఆదాయపన్ను శాఖ ఎదురుగా ఉన్న సాయిశ్రీనివాస హాస్పిటల్‌లో ప్రతిరోజూ సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు.

వానొస్తే ఆటకు సెలవు

- మూతపడిన స్టేడియం
- వాకర్స్, క్రీడాకారుల ప్రాక్టీస్‌కు బ్రేక్

ఔట్‌డోర్ స్టేడియం (కర్నూలుటౌన్) : వర్షం వచ్చిందంటే చాలు ఔట్ డోర్ స్టేడియం గేటు తెరుచుకోదు. ఫలితంగా ఉదయం వాకర్స్, ప్రాక్టీస్ కోసం వచ్చిన క్రీడాకారులు వెనుదిరిగి వెళ్లాల్సిందే. శనివారం ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ మేరకు 'వర్షం పడినందు వల్ల స్టేడియం ట్రాక్‌లో బురద ఉన్నది. లోనికి ప్రవేశం లేదు'' అని రాసిన ఓ బోర్డును గేటుకు వేలాడదీశారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం దుస్థితి ఇది. క్రీడాకారుల కోసం స్టేడియం నిర్మించారు. అయితే ఉదయం, సాయంత్రం క్రీడాకారుల కంటే వాకర్స్ పెద్ద సంఖ్యలో ప్రతిరోజు ఇక్కడికి రావడం సర్వసాధారణం. అయితే వర్షం పడిన ప్రతిసారి స్టేడియం మూసివేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది సింథటిక్ ట్రాక్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ క్రీడలకు సంబంధించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలంటూ ప్రభుత్వం రూ. 7 లక్షలు ఇచ్చింది. అయితే పనులు మాత్రం ప్రారంభం కాలేదు.


స్టేడియం లోపలికి ప్రవేశం లేదని గేటుకు బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం


స్టేడియం లోపల నీరు చేరిన దృశ్యం

30 నుంచి లావుబాలీ దర్గా ఉరుసు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): పాతబస్తీలోని హజరత్ సయ్యద్‌షా లతీఫ్ లావుబాలీ దర్గా ఉరుసు ఈనెల 30వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు సజ్జాదే నషీన్ ఖల్ఫాయే అక్బర్ సయ్యద్ షా హాషిం ఆరిఫ్‌పాషా ఖాద్రి తెలిపారు. శనివారం దర్గా ఆవరణలో ఉత్సవాల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30న గంధం, 31న ఉరుసు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న జరిగే జియారత్ ఫాతేహాతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై హజరత్ కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో సయ్యద్ షుజావుద్దీన్‌ఖాద్రి, సయ్యద్ సిరాజ్‌పాషాఖాద్రి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు విడుదల చేస్తున్న సజ్జాదా నషీన్ ఆరిఫ్‌పాషా ఖాద్రి

నేడు గణేశ్ ఉత్సవ కమిటీల సమావేశం

కర్నూలు (టౌన్) : నగరంలోని వినాయక్‌ఘాట్ గణేశ్ మందిరంలో ఆదివారం సాయంత్రం ఉత్సవ కమిటీ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నట్లు గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సంఘటన కార్యదర్శి కాళింగి నరసింహావర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వాతావరణ కాలుష్యంతో ఆస్తమా

కర్నూలు(హాస్పిటల్): పెరుగుతున్న వాతావరణ కాలుష్యంతో ఆస్తమా రోగుల సంఖ్య అధికమవుతోందని ప్రముఖ ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు డాక్టర్ జి. కుళ్లాయప్ప చెప్పారు. స్థానిక కొత్తపేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో ఆయన ఉచిత ఆస్తమా వైద్యశిబిరం నిర్వహించారు.

బాధిత కుటుంబానికి హోంగార్డు ఉద్యోగం

కర్నూలు: హోంగార్డు ఎస్.ఎం. హనీఫ్ (హెచ్.జి నెం.303) కర్నూలు ఆర్టీసీలో పనిచేస్తూ కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన స్థానంలో కుమారుడు మహమ్మద్ యూసుఫ్‌కి హోంగార్డు ఉద్యోగం ఇస్తూ నియామక ఉత్తర్వు కాపీని ఎస్పీ గోపీనాథ్ జట్టి శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఏ రంగనాథ్ బాబు, యూనిట్ ఇన్‌చార్జ్ జరప్ప తదితరులు పాల్గొన్నారు.


హోంగార్డు నియామక పత్రం ఇస్తున్న ఎస్పీ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట రూ.30, వంకాయ రూ.30–34, బెండకాయలు రూ.16, పచ్చిమిర్చి రూ.20, కాకరకాయలు రూ.20, బీరకాయలు రూ.12, క్యాలీఫ్లవర్ రూ.30, క్యారెట్ రూ.60, క్యాబేజీ రూ.24, బీన్స్ రూ.54, దొండకాయలు రూ.18, ఆలుగడ్డలు రూ.20, ఉల్లిగడ్డలు రూ.20, చౌళకాయలు రూ.18, బుడంకాయలు రూ.14, సోరకాయలు రూ.10, దోసకాయలు రూ.12, చిక్కుడు రూ.38

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం **(TPDS)**'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య **"Planned Economy of India"**ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హాక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్సీ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?


N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK
POs, Clerks
Special
Also useful for
Groups
& Other Exams

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు


యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి
మ్యాథమెటిక్స్
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:
7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.


అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నానా్న చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



యాంకరింగ్‌తోనే గుర్తింపు

• శ్రీశైలంలో సినీనటి అనసూయ



శ్రీశైలం: సినిమాలు, సీరియల్స్‌లో నటించినా యాంకరింగ్‌తోనే ప్రేక్షకులకు దగ్గరయ్యానని సినీనటి అనసూయ తెలిపారు. మల్లన్న దర్శనార్థం ఆమె కుటుంబ సభ్యులతో కలసి శనివారం శ్రీశైలం వచ్చారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జబర్దస్త్ తనకు టీవీ యాంకర్‌గా బాగా గుర్తింపు తెచ్చిందన్నారు. కొన్ని మంచి సినిమాల్లో కూడా అవకాశాలు లభించాయని, అయితే టీవీ యాంకరింగ్‌తోనే ఇరు రాష్ట్రాల్లోని అభిమానులకు చేరువైనట్లు తెలిపారు. శ్రీశైలానికి అనసూయ వచ్చినట్లు తెలుసుకున్న అభిమానులు ఆమెను చూసేందుకు ఉత్సాహం కనబరిచారు. ఆలయం బయట కొందరు ఆమెను కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. దర్శనం ఆమె అనంతరం హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు.

ఎవరి ధీమా వారిదే!



• ఉప ఎన్నిక ఫలితంపై నేతల్లో టెన్షన్
• గ్రామాల వారీగా లెక్కలు చూస్తున్న వైనం
• రూ.కోట్లలో బెట్టింగ్

నంద్యాల: ఉప ఎన్నికల ప్రచారంలో హోరాహోరీగా తలపడిన ప్రధాన పార్టీల నాయకులు ప్రస్తుతం ఫలితంపై టెన్షన్‌గా గడుపుతున్నారు. గ్రామాల వారీగా లెక్కలు చూసుకుంటూ విజయంపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయంపై కోట్లాది రూపాయల బెట్టింగ్ కాసిన వారు అభ్యర్థులను మించి ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఉప ఎన్నికల ఫలితాలు సర్వత్రా ఆసక్తికరంగా మారాయి. గత బుధవారం పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా ముగించిన అధికారులు సోమవారం కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు.

అంచనాల్లో నిమగ్నమైన నేతలు..

వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డి, టీడీపీ తరఫున భూమా బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్‌ఖాదర్‌తోపాటు మరో 13మంది ఎన్నికల్లో పోటీ చేశారు. పట్టణంలో 1,42,628 ఓటర్లకుగాను 1,05,629 మంది, రూరల్‌కు సంబంధించి 47,386 ఓటర్లకుగాను 41,514 మంది, గోస్పాడు మండలంలో 28,844 ఓటర్లలో 26,192 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 79.20శాతం పోలింగ్ నమోదైంది. ఫలితం మిగిలి ఉండడంతో నాయకుల దృష్టి అటువైపు పడింది. గ్రామాల వారీగా నాయకులు, ఓటర్లకు పంపిణీ చేసిన నగదు, చీరలు, ముక్కుపుడకలు, దేవాలయాలకు అందజేసిన నగదు, వాటి కారణంగా తమకు వచ్చే ఓట్లను అంచనా వేస్తూ గడుపుతున్నారు నాయకులు.

ఓటింగ్ శాతం పెరగడంతో టీడీపీలో ఆందోళన...

నియోజకవర్గంలోని 2,18,858 ఓటర్లలో 1,73,335 మంది ఓటు వేసి రికార్డు సృష్టించడంతో టీడీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఓటింగ్ శాతం పెరిగింది కనుక ప్రతిపక్ష పార్టీకి కలిసి వస్తుందని లోలోన మధనపడుతున్నారు. నియోజకవర్గంలో 1,11,018 మంది మహిళలుండగా 88,503 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. వీరు ఎవరికి ఓటు వేశారనేది అంతు పట్టడం లేదు. గ్రామాల్లో కూడా టీడీపీ నాయకుల అంచనా కన్నా పోలింగ్ శాతం పెరగడం ఆ పార్టీ నాయకుల్లో అలజడికి కారణమైంది. గోస్పాడు, నంద్యాల మండలాల్లోని గ్రామాలు మొదటి నుంచి వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండటం, వాటిలో ఓటింగ్ శాతం విపరీతంగా పెరగడం టీడీపీ నాయకులు కలవర పడుతున్నారు.

పందెంరాయుళ్ల ఉత్కంఠ..

నంద్యాల ఉప ఎన్నిక ఫలితం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. ఫలితంపై నాయకులు, బెట్టింగ్ రాయళ్లు రూ.కోట్లలో పందాలు కాస్తున్నారు. ఒక్క నంద్యాల నియోజకవర్గంలోనే రూ.50కోట్ల వరకు పందాలు జరిగినట్లు సమాచారం. స్థానిక నాయకులు సైతం గ్రామాల వారీగా పందె కాస్తున్నట్లు తెలిసింది. విజయం ఎవరిని వరిస్తుందనే విషయం రేపటి సోమవారంతో బహిర్గతం కానుంది.

చౌడేశ్వరీ దేవి సేవలో ఎన్నికల అబ్జర్వర్

బనగానపల్లె రూరల్: నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని శుక్రవారం నంద్యాల నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ ఆఫీసర్ హిమాంశు జ్యోతి చౌదరి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామానుజన్, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం నిర్వహించారు. తర్వాత ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనను ఈఓ, అర్చకులు సత్కరించారు.

• టీబీ డ్యాంకు వరద నీరు



హొళగుంద: తుంగభద్ర జలాశయానికి నీటి చేరిక పెరుగుతోంది. శనివారం సాయంత్రం నాటికి డ్యాం నీటి మట్టం 1620.28 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ 58.98 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి 12,969 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా 850 క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు.

గణపతి నవరాత్రోత్సవాలకు శ్రీకారం

• శ్రీశైలంలో సెప్టెంబర్ 3 వరకు విశేష పూజలు
• అప్పటి వరకు ఆర్జిత రుద్రహోమాలు రద్దు
• నాలుగు అడుగులకుపైగా మృత్తికా (మట్టి) గణపతి



మృత్తికా గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు, ఈఓ, ఉత్సవ ఆరంభ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీశైలం: వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం శ్రీశైలంలో గణపతి నవరాత్రోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఆలయ ప్రాగణంలో ఉదయం 8.10 గంటలకు యాగశాలప్రవేశం, వేదస్వస్తి, శివసంకల్పం, గణపతి పూజతో అత్యంత వైభవంగా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 3 వరకు గణపతి నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు. అప్పటి వరకు ఆలయ ప్రాంగణంలో రత్నగర్భగణపతి, శ్రీశైలానికి 3 కిలోమీటర్ల దూరంలోని సాక్షి గణపతికి నిత్యం వ్రతకల్పం విశేషార్చనలుంటాయన్నారు. అలాగే గత ఏడాది తరహాలోనే ఆలయప్రాంగణంలో మృత్తిక(మట్టి) గణపతిని నెలకొల్పి వ్రత కల్ప పూర్వకంగా పూజాధికాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభ పూజల అనంతరం యాగశాలలో అఖండస్థాపన, మండపారాధన, కలశస్థాపన నిర్వహించారు. సాయంకాలం అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, ఉపాంగహవనాలు, గణపతి హోమం జరిపించారు. చివరిరోజు సెప్టెంబర్ 3 ఉదయం 10 గంటలకు గణపతిపూజ, మండపారాదనలు, కలశార్చనలు, గణపతిహోమం, రుద్రహోమం అనంతరం పూర్ణాహుతితో ఉత్సవాలకు ముగింపు పలుకుతామన్నారు. తర్వాత మృత్తికా గణపతిని నిమజ్జనం చేస్తామన్నారు.

ఆర్జిత రుద్రహోమాలు నిలుపుదల..

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని శుక్రవారం నుంచి సెప్టెంబర్ 3 వరకు గణపతి హోమం, ఆర్జిత రుద్రాభిషేకం, ఆర్జిత మృత్యుంజయ హోమం, ఆర్జిత నవగ్రహ హోమం నిలుపుదల చేస్తున్నట్లు ఈఓ ప్రకటించారు. అమ్మవారి ఆలయంలో నిర్వహించే చండీహోమాలు మాత్రం ఉత్సవ సమయంలో కూడా కొనసాగుతాయన్నారు.

భక్తులకు సదావకాశం..

గణపతి నవరాత్రోత్సవాల్లో ఆలయంలో చేపడుతున్న పుష్పాలంకరణలో భక్తులకు అవకాశం కల్పించాలని దేవస్థానం సంకల్పించిందని ఈఓ తెలిపారు. ఆసక్తి కల్గిన వారు పుష్పాలంకరణ కోసం విడిపూలు విరాళంగా సమర్పించవచ్చన్నారు.